# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 215 | పేజీలు : 08 | శనివారం | 15-08-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## భారత్‌కు పెజెష్కియాన్!

- సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!
- బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశాలు
- ఇటీవలే భారత్‌కు వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి
- పశ్చిమాసియా భద్రతలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని వ్యాఖ్య
- ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ భారత పర్యటనకు ప్రాధాన్యం

మిగతా 2 లో



## హిందూ కుటుంబాలను వేధిస్తూ... మైనారిటీలకు ఉచిత విద్యుత్ ఇస్తారా?

- పాతబస్తీలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని రేవంత్ చెప్పారన్న రాంచందర్ రావు
- విద్యుత్ బిల్లులు చెల్లించని మైనార్టీలపై సానుభూతి ఎందుకని ప్రశ్న
- ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు

మిగతా 2 లో



## నేను కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదు

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

- కాంగ్రెస్ పార్టీలో బయటి నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువయిందన్న రాజగోపాల్ రెడ్డి
- రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలతో పార్టీలో రేగిన దుమారం
- తాను పార్టీ నేతలను విమర్శించలేదన్న మునుగోడు ఎమ్మెల్యే

మిగతా 2 లో



## నీరే మాకు ఆధారం..

**భారత్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకుంటాం: హెహబాజ్ షరీఫ్**

సింధు నదీ జలాల వివాదంపై షెహబాజ్ షరీఫ్ ఘాటు వ్యాఖ్యలు


పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటే తమ దేశం సహించదని వ్యాఖ్య

తమ నీటి హక్కుల కోసం అన్ని వేదికలపై పోరాడుతామని హెచ్చరిక

మిగతా 2 లో

హైదరాబాద్ పల్స్,డెస్క్

సింధు నదీ జలాల ఒప్పందం వివాదంపై భారత్‌ను ఉద్దేశించి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌కు నీరే ప్రధానమైన జీవనాధారమని, నదీ జలాల విషయంలో తమ దేశానికి వర్తించే హక్కులపై రాజీ పడే ప్రసక్తి



## యుద్ధప్రాతిపదికన పోలవరం పనులు..

**సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు**

- పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 89.9 శాతం మేర పోలవరం సివిల్ పనులు పూర్తయినట్టు వెల్లడి
- ప్రాధాన్యతా క్రమంలో 36 ప్రాజెక్టులు పూర్తి చేయాలని నిర్ణయం
- గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ పనులు చేపట్టాలని ప్రత్యేక సూచన
- రాష్ట్రంలో వర్షపాతం, భూగర్భ జలాలపైనా సమావేశంలో చర్చ

మిగతా 2 లో



హైదరాబాద్ పల్స్,డెస్క్

ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ సహా రాష్ట్రంలోని ప్రాధాన్యతా ప్రాజెక్టుల పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల వారీగా జరుగుతున్న పనుల వివరాలను జలవనరుల శాఖ అధికారులు ఆయనకు


'సీఎం డైరెక్షన్‌తోనే భూముల నిషేధం'.. ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు

స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు?: ఎంపీ రఘునందన్ రావు..

అంబేద్కర్, జ్యోతిబా పూలే స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలి: సీఎం రేవంత్ రెడ్డి..

2




మిగతా 2 లో


## స్కూల్ ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి

**రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి**

- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులపై ఆకునూరి మురళి ఆందోళన
- భారీ ఫీజులతో సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారం
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని సూచన
- ఫీజుల నియంత్రణ కోసం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడి
- తల్లిదండ్రులు, విద్యావేత్తలు హాజరుకావాలని పిలుపు

## స్వాతంత్ర్య దినోత్సవ వేళ బాంబు బెదిరింపులు

**ఢిల్లీలో హై అలర్ట్**



**కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**

- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు ఢిల్లీకి ఒ వరుస బాంబు బెదిరింపులు
- ఎర్రకోట, ఢిల్లీ విమానాశ్రయంతో పాటు కీలక ప్రాంతాలకు బెదిరింపులు
- ఒక మెయిల్‌లో ఖలిస్థాన్, 1984 అల్లర్ల ప్రస్తావన

మిగతా 2 లో

హైదరాబాద్ పల్స్,డెస్క్

స్వాతంత్ర్య వేడుకలకు ఒకరోజు ముందు దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. ఢిల్లీ హైకోర్టు, ఎయిర్‌పోర్ట్ సహా పలు ప్రభుత్వ కార్యాలయాలకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వచ్చాయి. దీంతో భద్రతా బలగాలు అప్రమత్తమై విస్తృత తనిఖీలు చేపట్టాయి. అయితే ఇదంతా ఆకతాయిల పనేనని, ఇవన్నీ నకిలీ బెదిరింపులేనని తేలడంతో




## హిందూ కుటుంబాలను వేధిస్తూ... మైనారిటీలకు ఉచిత విద్యుత్ ఇస్తారా?

మొదటి పేజీ తరువాయి

పాతబస్తీలో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఉచిత విద్యుత్ పథకం అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన... కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. పాతబస్తీలోని మైనారిటీలు విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని, అందుకే వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామనే రీతిలో సీఎం మాట్లాడటాన్ని రాంచందర్ రావు తప్పుబట్టారు. నిబంధనలు పాటించడం లేదని, నిబంధనల ఉల్లంఘన జరిగిందనే సాకుతో హైడ్రా ద్వారా పేద హిందూ కుటుంబాల ఇళ్లను కూల్చివేస్తున్నప్పుడు చూపించని సానుభూతిని, విద్యుత్ బిల్లులు చెల్లించని మైనారిటీల విషయంలో ఎందుకు చూపిస్తున్నారని నిలదీశారు. ఒకవైపు సామాన్య పేద హిందూ కుటుంబాలపై హైడ్రాను ప్రయోగిస్తూ వేధింపులకు గురిచేస్తూ... మరోవైపు మైనారిటీల సంక్షేమం పేరుతో వారు బిల్లులు కట్టకపోవడాన్ని సమర్థిస్తూ ప్రోత్సహించేలా మాట్లాడటం కాంగ్రెస్ నైజానికి నిదర్శనమని మండిపడ్డారు. హిందువుల ప్రయోజనాలను పణంగా పెట్టి మైనారిటీలను ప్రసన్నం చేసుకునే బుజ్జగింపు రాజకీయం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని, ఖిలాఫత్ ఉద్యమం నాటి నుంచి నేటి వరకు వారి విధానంలో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు.

## యుద్ధప్రాతిపదికన పోలవరం పనులు..

మొదటి పేజీ తరువాయి

నివేదించారు. పోలవరం ప్రాజెక్టులో నిన్నటి వరకు 89.9 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయని, ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-1, గ్యాప్-2 పనులను శరవేగంగా చేపట్టినట్టు తెలిపారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల భారీ వరద ప్రవాహం వచ్చినప్పటికీ, పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కొనసాగించామని నివేదికలో పేర్కొన్నారు. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, పలు కీలక సూచనలు చేశారు. డ్యామ్ సైట్ వద్ద రోడ్ల వంటి మౌలిక వసతుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, ప్రాజెక్టు సమీపంలోని గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ, స్థానికుల మనోభావాలను గౌరవించేలా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మొత్తం 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడంపై చర్చించారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, లోటు వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి సరఫరా, జలధార-జలహారతి కార్యక్రమాల అమలు వంటి అనేక కీలక అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్కూల్ ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి

మొదటి పేజీ తరువాయి

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల పెంపుపై విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతున్నాయని ఆరోపించారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఈ భారం పడుతోందని పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియోలో ఆయన ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తారు. నాణ్యమైన విద్య అందక పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపలేని పరిస్థితి ఉందన్నారు. మరోవైపు ప్రైవేట్ స్కూళ్లలో భారీ ఫీజులతో కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచినా ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందించలేకపోవడం బాధాకరమన్నారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణకు సరైన చట్టం లేకపోవడం వల్లే సమస్య మరింత తీవ్రమవుతోందని విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టం కోసం తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆకునూరి మురళి తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## భారత్‌కు పెజెష్కియాన్!

మొదటి పేజీ తరువాయి

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సెప్టెంబరులో భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొననున్నట్లు ఏఎన్ఐ వార్తాసంస్థ వెల్లడించింది. 2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన భారత్.. 18వ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు 'బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అనే అజెండాతో సాగనుంది. 2026 ఆరంభంలో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ నుంచి భారత్ స్వీకరించింది. పెజెష్కియాన్ పర్యటనకు మరో ప్రాధాన్యం ఉంది. 2024 అక్టోబరులో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ప్రాంతీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఇరాన్ 2024లో బ్రిక్స్‌లో పూర్తిస్థాయి సభ్యత్వం పొందింది. అదే సమయంలో ఈజిప్ట్, ఇథియోపియా, యూఏఈ కూడా కూటమిలో చేరాయి. 2025లో ఇండోనేషియా సభ్యత్వం పొందడంతో బ్రిక్స్ పూర్తిస్థాయి సభ్యుల సంఖ్య 11కి చేరింది. ఇటీవలే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ భారత్‌కు వచ్చారు. బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఆయన.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడంలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని చెప్పారు. అవసరమైతే భారత్ చేపట్టే నిర్మాణాత్మక ప్రయత్నాలను స్వాగతిస్తామని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య భద్రతకు ఇరాన్ కట్టుబడి ఉంటుందని అరాఘ్చీ తెలిపారు. సైనిక పరిష్కారం కంటే చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడమే మార్గమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ భారత్ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

## ఇన్వెస్ట్ తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

పొంగులేటి మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా స్మార్ట్‌కార్డుల పంపిణీ జరుగుతుందని ఆయన వివరించారు. అనంతరం జిల్లా కేంద్రాల్లో మంత్రుల చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ ఉంటుందని పొంగులేటి తెలిపారు. గతంలో 2.81 కోట్ల మందికి రేషన్ కార్డులు ఉండేవన్న మంత్రి పొంగులేటి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మరో 62 లక్షల కార్డులు ఇచ్చామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3.42 కోట్ల మందికి రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.

**గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు సబ్‌కమిటీ ఛైర్మన్‌గా భట్టి విక్రమార్క**

డిసెంబర్ 7,8,9 తేదీల్లో తెలంగాణ ఇన్వెస్ట్‌మెంట్ థీమ్ పేరుతో గ్లోబల్ సమ్మిట్ జరుగుతుందని పేర్కొన్నారు. దాని నిర్వహణకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేశామన్నారు. మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ సభ్యులుగా ఉంటారన్నారు. ఏడు సన్న వడ్ల రకాల ధాన్యం పండించే రైతులకు మద్దతు ధర, బోనస్ రూ.500 ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. గత యాసంగిలో ప్రభుత్వం 81.16 లక్షల టన్నుల ధాన్యం సేకరించిందన్న పొంగులేటి, కేంద్రం 63.62 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని వివరించారు. మిగిలిన 17.54 లక్షల టన్నుల ధాన్యం ఈ వేలం వేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

## నేను కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీలో బయట నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువైందంటూ తాను చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో రాజకీయ చర్చ నడుస్తున్న వేళ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఎక్కడా కాంగ్రెస్ పార్టీ నాయకులను కానీ, పార్టీని కానీ విమర్శించలేదని... విమర్శించబోనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని... భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధి కూడా ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోనే తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతానని స్పష్టం చేశారు..పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా జెండా మోసిన అసలైన కాంగ్రెస్ నాయకులకు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రజాపాలనలో తగిన గుర్తింపు లభించాలనే ఉద్దేశంతోనే తాను మాట్లాడానని ఆయన చెప్పారు. సీమాంధ్ర పాలకులు, కాంట్రాక్టర్ల చెప్పుచేతల్లో తెలంగాణ ప్రభుత్వం లేదా పార్టీ నడవకూడదని సూచించారు. ప్రజాపాలన అంటే కేవలం పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల కోసం కాదని... పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేయాలని స్పష్టం చేశారు.

## నీరే మాకు ఆధారం..

మొదటి పేజీ తరువాయి

లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ... సింధు నదీ జలాల ఒప్పందంలో మార్పులు చేయడం కానీ, పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం లేదా డైవర్ట్ చేయడం కానీ చేస్తే దాన్ని తమ దేశం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. తమకు 'నీరే రెడ్ లైన్' అని, ఈ విషయంలో భారత్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. పహల్‌గామ్ ఉగ్రదాడి అనంతరం భారతదేశం సింధు నదీ జలాల ఒప్పందాన్ని సవరించాలని లేదా పునఃసమీక్షించాలని కోరుతూ పాకిస్థాన్‌కు నోటీసులు పంపిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 60 ఏళ్ల నాటి ఈ ఒప్పందంలో మార్పులు తెచ్చేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ నీటి హక్కులను కాపాడుకోవడానికి దౌత్యపరంగా, చట్టపరంగా అన్ని వేదికలపైనా పోరాడతామని షరీఫ్ పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేళ బాంబు బెదిరింపులు

మొదటి పేజీ తరువాయి

అంతా ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు ఎర్రకోటలో జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**అసలేం జరిగింది?**

శుక్రవారం ఉదయం 11 గంటల 18 నిమిషాలకు ఢిల్లీ కంటోన్మెంట్ ఎస్‌డీఎం కార్యాలయానికి, ఆ తర్వాత ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్-3 కి, జామ్‌నగర్ హౌస్‌కు, సాకేత్ ఎస్‌డీఎం కార్యాలయానికి, ఝండే వాలన్‌కు వరుసగా బాంబు బెదిరింపు కాల్స్, ఈ-మెయిల్స్ వచ్చాయి. ఢిల్లీ హైకోర్టులో మధ్యాహ్నం 02:11 నిమిషాలకు పేలుడు జరుగుతుందని మెయిల్ రావడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఢిల్లీ పోలీసుల ఆధ్వర్యంలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఈ ప్రాంతాలకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించకపోవడంతో ఇవి కేవలం నకిలీ బెదిరింపులేనని పోలీసులు నిర్ధారించారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

**ఢిల్లీ ఖలిస్థాన్ అవుతుందని హెచ్చరిక**

ఢిల్లీ హైకోర్టుకు వచ్చిన బెదిరింపు మెయిల్‌లో ఢిల్లీ ఖలిస్థాన్ అవుతుందని ఆగంతకులు హెచ్చరించారు. ఆగస్టు 15న బాంబుదాడులు చేస్తామని బెదిరించారు. 1984 సిక్కు వ్యతిరేక హింసాకాండకు బాధ్యులైన కాంగ్రెస్ నేతలపై చర్య తీసుకోవాలని మెయిల్‌లో డిమాండ్ చేశారు. ఖాకీ యూనిఫాంలో వచ్చే వ్యక్తులు ఎర్రకోటలో పేలుళ్లకు పాల్పడతారంటూ హెచ్చరించారు. ఖలిస్థాన్ మద్దతుదారులు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారని ఢిల్లీ నుంచి అంబాలా వైపు వెళ్లే రైలును లక్ష్యంగా చేసుకుంటామని మెయిల్‌లో ఆగంతకులు పేర్కొన్నారు. పంజాబీ భాషను ఇంగ్లీష్‌లో రాసి ఢిల్లీ హైకోర్టు, హైకోర్టు రిజిస్ట్రార్, హైకోర్ట్ బార్‌కు ఆగంతకులు మెయిల్ పంపారు. దీంతో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

**ఎర్రకోటలో బహుళ అంచెల భద్రత**

మరోవైపు శనివారం ఎర్రకోటలో జరిగే 80వ స్వాతంత్ర్య వేడుకలకు ఢిల్లీ పోలీసులు బహుళ అంచెల భద్రతను ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతినుద్దేశించి ప్రసంగించనున్న నేపథ్యంలో ఎర్రకోట పరిసరాలను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో భాగంగా భద్రతా ఏజెన్సీలు ముందుగానే సమన్వయంతో మాక్ డ్రిల్స్ కూడా నిర్వహించాయి. ఎర్రకోట లోపల, బయట ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వీడియో అనలిటిక్స్‌తో కూడిన వెయ్యికి పైగా సీసీటీవీ కెమెరాలను అమర్చారు. కంట్రోల్ రూమ్ ద్వారా అనుమానాస్పద కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రత్యేక రెస్పాన్స్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఎర్రకోటతో పాటు ఢిల్లీలోని ప్రధాన కూడళ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర సున్నిత ప్రాంతాల్లోనూ తనిఖీలు ముమ్మరం చేశారు. వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, తనిఖీల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రతి ప్రదేశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

**బాంబు బెదిరింపు రావడం ఇదే మొదటిసారి కాదు!**

అయితే, స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు ఢిల్లీలో బాంబు బెదిరింపు రావడం ఇదే మొదటిసారి కాదు. అంతకుముందు, ఆగస్టు 3న, ఢిల్లీ మేయర్ కార్యాలయానికి బాంబు బెదిరింపు ఈమెయిల్ రాగా, ఢిల్లీలోని పలు పాఠశాలలకు, ఢిల్లీ హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. జులైలో, ఎర్రకోటకు సంబంధించి కూడా ఒక బాంబు బెదిరింపు వచ్చినట్లు నివేదికలు పేర్కొన్నాయి. కానీ విచారణలో అవన్నీ నకిలీవని తేలింది.

## 'సీఎం డైరెక్షన్‌తోనే భూముల నిషేధం'.. ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగస్టు 14: తెలంగాణలోని పలువురు ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో భాగంగా కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఉద్దేశపూర్వకంగా భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి లేదా అయనకు సంబంధించిన వారి నుంచి క్లారిఫికేషన్ వచ్చిన తరువాత వాటిని క్లియర్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇది నేరుగా సీఎం కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. భూముల విలువ ఎక్కువగా ఉన్నచోట ఈ తరహా దందా నడుస్తోందని ఎంపీ వ్యాఖ్యానించారు. ఇది కేవలం బాధితుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో భాగమే అని అన్నారు. బాధితులు కాళ్లు అరిగేలా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ రిజిస్టార్ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు?: ఎంపీ రఘునందన్ రావు..

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఫొటో కచ్చితంగా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రం తన వాటా కింద ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని రఘునందన్ రావు ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తున్నవేనని ఎంపీ పేర్కొన్నారు. ఒక్క కిలో బియ్యం ఇస్తూ కార్డుపై ముగ్గురు కాంగ్రెస్ నేతల ఫొటోలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలతో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడాన్ని రఘునందన్ రావు ఆక్షేపించారు. మోదీ ఫొటో లేకపోవడంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 1.06 కోట్ల రేషన్ కార్డుల పంపిణీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా ఎన్ని ఇస్తున్నారో ప్రభుత్వం వెల్లడించాలన్నారు. రేషన్ కార్డుల ముద్రణ ఖర్చులు, టెండర్ల వివరాలు బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. కార్డుల ముద్రణ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు, ఎన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారనే వివరాలను వెల్లడించాలన్నారు. అదేవిధంగా, రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, వారికి గౌరవ వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. పెంచిన రేషన్ డీలర్ల కమిషన్‌ను వెంటనే ఇవ్వాలని, బియ్యంలో నూకలు ఎక్కువగా ఉన్నాయన్న ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల ద్వారా తెలంగాణలోని పేదలకు మరిన్ని నిత్యావసర సరకులు అందించాలని సూచించారు. కర్ణాటక తరహాలో కందిపప్పు, నూనె, రాగులు, చక్కెర, గోధుమలు ఇవ్వాలని.. బియ్యం వద్దనుకునే వారికి ప్రత్యామ్నాయ ఆహార ధాన్యాలు అందించాలన్నారు. పేదల ఆహార భద్రతపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని అన్నారు. అలాగే, రేషన్ కార్డుల పంపిణీని పునఃపరిశీలించాలని, మోదీ ఫొటోతో కొత్త కార్డులు ముద్రించాలని ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

## అంబేడ్కర్, జ్యోతిబా పూలే స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలి: సీఎం రేవంత్ రెడ్డి..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్య ఒక్కటే తలరాతలను మార్చే మార్గమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ (శుక్రవారం) నెక్లెస్ రోడ్డులో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒకవైపు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మరోవైపు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, జ్యోతిబా పూలే విగ్రహాలను ఆవిష్కరించుకోవడం గర్వకారణమని రేవంత్ పేర్కొన్నారు. నెక్లెస్ రోడ్ చౌరస్తా ఇప్పుడు అద్భుతంగా మారిందని చెప్పారు. 150 ఏళ్ల క్రితమే జ్యోతిబా పూలే చదువే ఏకైక మార్గమని చాటిచెప్పారని, తాను చదువుకోవడంతో పాటు తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించి ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఆగస్టు 14 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీద్‌బండలో కుడికుంట చెరువు అలుగు నుంచి ప్రభుపాద లేఅవుట్ కాలనీ వరకు రూ.4 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మసీద్‌బండ ప్రభుపాద లేఅవుట్ కాలనీలో నెలకొన్న వరద నీటి కాల్వ ఔట్‌లెట్ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. వర్షాకాలాన్ని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వరద నీటి కాల్వ ఔట్‌లెట్ సక్రమంగా లేకపోవడంతో వర్షాల సమయంలో నీరు నిలిచి కాలనీ ముంపునకు గురవుతోందని, దీంతో



కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అన్ని చర్యలు చేపట్టాలని, పక్కా ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని గాంధీ తెలిపారు. వరద నీటి కాల్వ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా




చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీ వాసులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి

### మూడు సంవత్సరాల్లో సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ కు ఏం చేశారో ప్రజలకు చెప్పాలి.

### మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 14 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** ముఖ్యమంత్రి సంగారెడ్డి జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో గత మూడు సంవత్సరాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు. ఆర్భాటంగా సభలు, సమావేశాలు నిర్వహించడం కంటే ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. గతంలో ఉన్న రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చడం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమిటో ప్రభుత్వం వివరించాలని ప్రశ్నించారు. ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే రేషన్ బియ్యం పరిమాణాన్ని పెంచి ఇవ్వాలని, ప్రజాధనాన్ని అనవసర కార్యక్రమాలకు ఖర్చు చేయకుండా సంక్షేమానికి వినియోగించాలని కోరారు. ఎన్నికల సమయంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిర్వహించిన సభలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేసిన భూపాల్ రెడ్డి.. గత మూడు సంవత్సరాల్లో నియోజకవర్గానికి ఎన్ని ఉద్యోగాలు తీసుకొచ్చారో ముఖ్యమంత్రి స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.

**తడ్కల్ మండలంపై స్పష్టత ఇవ్వాలి:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తడ్కల్ మండల ఏర్పాటు కోసం అనేక ప్రయత్నాలు చేసి సంబంధిత



జీవోలు తీసుకొచ్చామని, ప్రభుత్వం మారిన తర్వాత ఆ ప్రక్రియ ముందుకు సాగలేదని భూపాల్ రెడ్డి ఆరోపించారు. తడ్కల్ మండల ఏర్పాటు విషయంలో ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.

**నల్లవాగు ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి:**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నల్లవాగు ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఎంత నిధులు కేటాయించారో ప్రభుత్వం వెల్లడించాలని భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రాజెక్టు అభివృద్ధి, సాగునీటి అవసరాలపై రైతులకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు.

**సంక్షేమ హామీలపై సమాధానం చెప్పాలి:**

కళ్యాణలక్ష్మి పథకం విషయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం స్పష్టంగా అమలు చేయాలని అన్నారు. ఒక తులం బంగారం హామీతో పాటు ఆర్థిక సహాయం విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీపై కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలని భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లాలో, ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎంతమంది మహిళలకు ఈ మొత్తాన్ని అందించారో అధికారిక గణాంకాలతో వెల్లడించాలని కోరారు. రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.15 వేల చొప్పున ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి సంబంధించి ప్రస్తుతం రైతులకు ఎంత మొత్తం అందుతోంది, ఎంతమంది రైతులు లబ్ధి పొందారనే వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని అన్నారు. దళిత బంధు తరహా పథకాల విషయంలోనూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమలు పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఎంతమందికి ఆర్థిక సహాయం అందించారో, ఇంకా ఎంతమంది లబ్ధిదారులు మిగిలి ఉన్నారో వెల్లడించాలని కోరారు. "సభలు, సమావేశాలు నిర్వహించడం మాత్రమే అభివృద్ధి కాదు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే నిజమైన పాలన. నారాయణఖేడ్ ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీపై ప్రభుత్వం ప్రగతి నివేదికను ప్రజల ముందు ఉంచాలి" అని భూపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి జిల్లాకు, నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన పెండింగ్ సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయడంతో పాటు నిధులు కేటాయించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి, రైతులకు సాగునీరు, యువతకు ఉద్యోగాలు, మహిళలకు సంక్షేమ పథకాలు, అర్హులకు సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం : జిల్లా ఎస్పీ

**ఉదయం 9:30 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్న వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు సి. దామోదర రాజనర్సింహ.**

**పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు, సిబ్బంది పరేడ్ ప్రాక్టీస్‌ను పరిశీలించిన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై, రేపు ఉదయం 9:30 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. తెలిపారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న సిబ్బంది పరేడ్ ప్రాక్టీస్‌ను అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్. పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరేడ్‌లో సిబ్బంది క్రమశిక్షణ, సమన్వయం, పరేడ్ కు అందాన్ని తీసుకువస్తాయని అదనపు ఎస్పీ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరేడ్ గ్రౌండ్స్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో జాగిలాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తూ., పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# స్వదేశీ యుద్ధ విమాన ఇంజిన్ తయారీకి రిలయన్స్-రోల్స్ రాయిస్ భారీ భాగస్వామ్యం

### ఏ.ఎం.సి.ఏ కోసం సంయుక్తంగా ఇంజిన్ అభివృద్ధి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, సెంట్రల్ డెస్క్, ఆగస్టు 14:** భారత రక్షణ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రతిష్టాత్మక 5వ తరం యుద్ధ విమాన ప్రాజెక్టు 'అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్' కోసం స్వదేశీ యుద్ధ విమాన ఇంజిన్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేసేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రోల్స్ రాయిస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా కాంబాట్ ఇంజిన్‌కు సంబంధించిన డిజైన్, అభివృద్ధి, తయారీ, సరఫరా ప్రక్రియలను భారత్‌లోనే వేగవంతం చేయాలని ఇరు సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. భారత్‌లో పవర్, ప్రొపల్షన్ టెక్నాలజీకి సంబంధించిన అత్యాధునిక కేంద్రంగా 'ఏరోస్పేస్ గ్యాస్ టర్బైన్ కాంప్లెక్స్' ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలిస్తున్నట్లు సంస్థలు వెల్లడించాయి. భారత వాయుసేన అవసరాలకు అనుగుణంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంతమైన యుద్ధ విమాన ఇంజిన్లను దేశీయంగా అభివృద్ధి చేసి తయారు చేయడం ద్వారా రక్షణ రంగంలో స్వావలంబనకు ఈ భాగస్వామ్యం దోహదపడుతుందని భావిస్తున్నారు. ఈ పరిణామం 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి మరింత ఊతమివ్వనుంది.

# విభజన గాయాలు దేశ ప్రజల గుండెల్లో నిలిచే ఉన్నాయి: నితిన్ నబీన్



**గురుగ్రామ్, ఆగస్టు 14 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** దేశ విభజన సమయంలో చోటుచేసుకున్న హింస, ప్రాణనష్టం, నిరాశ్రయులైన కుటుంబాల బాధలు దేశ ప్రజల గుండెల్లో ఎప్పటికీ మాయని గాయాలుగా మిగిలిపోయాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. హర్యానాలోని గురుగ్రామ్‌లో నిర్వహించిన 'విభజన భయానక స్మృతి దినోత్సవం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విభజన సమయంలో ప్రాణాలు కోల్పోయిన అమరుల త్యాగాలను, సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాల కష్టాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాటి చేదు అనుభవాలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలని, దేశంలో అలాంటి భయానక పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా జాతీయ ఐక్యతను కాపాడుకోవాలని నితిన్ నబీన్ పిలుపునిచ్చారు.

# ఆన్లైన్లో బుక్ చేసుకున్న రైతులకు యూరియా పంపిణీ చేసిన పిఎసిఎస్ చైర్మన్ మహేందర్ గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం చల్లూరు గ్రామంలో పిఎసిఎస్ రేణికుంట రాజపేట సెక్టర్ లో యూరియా ప్రత్యేక సెంటర్ ను ప్రారంభించి నిన్న ఆన్లైన్లో బుక్ చేసుకున్న వ్యవసాయదారులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ... గతంలో మండలంలో ఒకటే ఉంటే అదనంగా మూడు పాముకుంట, బొందుగుల, రాజపేట సహా నాలుగు యూరియా కేంద్రాలు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవతో వచ్చినందున మండలం నుంచి ముఖ్యంగా రైతుల నుంచి ఎమ్మెల్యేకి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మహేందర్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ సిల్వర్ బాలరాజు, పిఎసిస్ డైరెక్టర్ గౌరయ్య, స్థానిక సర్పంచ్ రూప బాల నరసయ్య గౌడ్, ఉప సర్పంచ్ బొంత సుధాకర్, వార్డు మెంబర్లు, సీఈఓ శేఖర్, సిబ్బంది నాయకులు బుడిగ పెంటయ్య గౌడ్, డిసిసి కార్యదర్శి ఇంజ నరేష్, బైర పాండు, ఐరేని నవీన్ కుమార్ మాజీ సర్పంచులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జలాల్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, యాదాద్రి** భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం జలాల్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గుండ్ల సుధాకర్ దాతగా అందించిన షూస్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థినులు సంప్రదాయ స్వాగత నృత్యంతో ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా చదువులో ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారికి నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులు మరింత కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్య, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా కాజీపేట నుండి యావపూర్ వరకు వచ్చిన బిటి రోడ్డు జలాల్ పూర్ మీదగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి షూస్ అందించిన దాత గుండ్ల సుధాకర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన మేరకు విద్యార్థులకు, పేదలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం పర్యటనలో జహీరాబాద్ కు అభివృద్ధి నిధులు మంజూరు చేయాలి

**ఖాళీ మాటలు కాకుండా నిధులు కేటాయించాలి.**

**ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు.**


**జహీరాబాద్, ఆగస్టు 14 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు డిమాండ్ చేశారు.జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో కేవలం హామీలు, మాటలకే పరిమితం కాకుండా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు పేర్లు మార్చడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని విమర్శించారు.పంచాయతీరాజ్ శాఖ ద్వారా రోడ్ల అభివృద్ధికి రూ.73 కోట్లు, ఆర్అండ్బీ శాఖ ద్వారా రూ.30 కోట్లు మంజూరైనప్పటికీ వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని తెలిపారు. నిధులు నిలిచిపోవడంతో నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి




దారుణంగా మారిందని పేర్కొన్నారు.జహీరాబాద్ మున్సిపాలిటీకి మంజూరైన రూ.50 కోట్లలో రూ.25 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని, మిగిలిన రూ.25 కోట్ల పనులు నిలిచిపోయాయని మాణిక్‌రావు తెలిపారు. సంగమేశ్వర--బసవేశ్వర ప్రాజెక్టులకు రూ.4 వేల కోట్లు మంజూరు చేసి, లక్షా ఆరు వేల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**అసెంబ్లీలో ప్రస్తావించినా పరిష్కారం లేదు:**

నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో పలుమార్లు ప్రస్తావించినప్పటికీ ప్రభుత్వం నుంచి "నోట్ చేసుకుంటాం" అనే సమాధానం తప్ప సమస్యలకు పరిష్కారం చూపడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు.ఇటీవల ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాలను అందజేశామని తెలిపారు. వాటిని పరిశీలిస్తామని కేంద్రం నుంచి స్పందన వచ్చిందని పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతులు అందజేసినా స్పందన లేకపోవడం బాధాకరమని మాణిక్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా పర్యటనలో జహీరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పెండింగ్ అభివృద్ధి పనులపై స్పష్టమైన ప్రకటన చేయడంతో పాటు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.



ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్‌కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, కౌన్సిలర్లు దీపక్, మహిపాల్ యాదవ్, ప్రవీణ్, మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహగౌడ్, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు సురేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివప్పతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో ఘనంగా తిరంగా ర్యాలీ

**స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటిన బీజేపీ**

**జహీరాబాద్, ఆగస్టు 14 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటుతూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యుడు బీబీ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లేలా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రజలందరూ ఘనంగా నిర్వహించాలని కోరారు. జాతీయ జెండా దేశ గౌరవం, స్వాతంత్ర్యం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.తిరంగా ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలో ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగ్, జిల్లా ఉపాధ్యక్షుడు గొల్ల భాస్కర్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, సుదీర్ బండారి, సుభాష్ రెడ్డి, మల్లికార్జున్ పటేల్, అరుణ



కౌలాస్, మున్సిపల్ కౌన్సిలర్ బొగ్గుల సంతోష్, అప్పం శ్రావణ్, తిరంగా యాత్ర కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, సోమ అనిల్, నరేష్ పాటిల్, మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, దుర్గయ్య, వైద్యనాథ్, బంటు విశ్వనాథ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే బీజేపీ నాయకులు శివరాజ్ పాటిల్, సునీల్, మారయ్య, సురేష్ పూరి, మహేష్ పాటిల్, జగన్, శివ, పూజ, శ్రీకాంత్, అర్చన, శారద, గంజి మంజులత, సుదం నిర్మల, మహేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయినపల్లిలో శ్రీ విశ్వకర్మ పంచదాయిల సేవా సంఘ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముద్దం నర్సింహ యాదవ్**

**ఆగష్టు 14, హస్మాత్ పేట్ (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):**
విశ్వకర్మ సంప్రదాయంలో పంచదాయిలు (లేదా పంచబ్రహ్మలు) అంటే విరాట్ విశ్వకర్మ యొక్క ఐదు ముఖాల నుండి ఉద్భవించిన ఐదుగురు సృష్టికర్తలు లేదా బ్రహ్మఋషులు. వీరు కంసాలి (స్వర్ణకార), కమ్మరి, వడ్రంగి (సుతారి), కంచరి (శిల్పి/తామ్రకార) మరియు శిలాశిల్పి అను ఐదు రకాల చేతివృత్తుల సంప్రదాయాలకు మూలపురుషులుగా పరిగణించబడతారు. ఈ ఐదు విభాగాల వారే ఐదు వేళ్ళ పిడికిలి లాగా కలిసి విశ్వకర్మ సమాజంగా ఏర్పడ్డారని ప్రతీతి.అలా ఏర్పడిన సంఘం ఐక్యతతో శుక్రవారం నాడు సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన శ్రీ విశ్వకర్మ పంచదాయిల సేవా సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని 262 ఓల్డ్ బోయిన్‌పల్లి మరియు 264 హస్మత్‌పేట్ డివిజన్స్ లో గల ఈ నూతన భవనాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,విశ్వకర్మ సమాజ ఐక్యత,అభివృద్ధి మరియు సంక్షేమానికి సేవా సంఘం మరింత తోడ్పాటును అందించాలని ఆకాంక్షించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముద్దం నర్సింహ యాదవ్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ తరణి శ్రీశైలం, వైస్




ప్రెసిడెంట్ కూచంగారి మనోచారి – సుజాత, పిడిచెట్టి పండరి, ప్రధానకార్యదర్శులు చింతామణి నరేందర్, కొందండంగారి రామాచారి, సహాయ కార్యదర్శులు జల్లిపల్లి రామాచారి, కన్నెకంటి నర్సింహాచారి, కత్రోజు ప్రవీణ్ చారి, కోశాధికారి నల్లనాగుల ప్రసాద్ చారి, సలహా సభ్యులు తరణి సరళ, నల్లనాగుల సత్యనారాయణ, నారోజు బ్రహ్మం, తంగళపల్లి శ్రీనివాస్, సంఘ సభ్యులు తరణి వివేక్, జల్లిపల్లి స్వామి కుమార్, ఈశ్వరమ్మ, కూకట్ పల్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ఇజాజ్, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, కర్రె జంగయ్య, మక్కాల నర్సింగ్ రావు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**వాహన తనిఖీలు చేపట్టిన గౌరారం పోలీసులు**

**వర్గల్, ఆగస్టు 14 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు వ్యక్తిగత భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని గౌరారం ఎస్సై ఆరోగ్యం సూచించారు.వర్గల్ మండలంలోని పలు గ్రామాల్లో గౌరారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ తదితర ధ్రువపత్రాలు లేకుండా ప్రయాణించడం, ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వాహనదారులకు చలానాలు విధించారు.ఈ సందర్భంగా ఎస్సై ఆరోగ్యం మాట్లాడుతూ.. గ్రామాల్లో కొందరు వాహనదారులు నిబంధనలను పట్టించుకోకుండా వాహనాలు నడుపుతున్న నేపథ్యంలో తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను కలిగి ఉండాలని సూచించారు.వర్గల్ మండల కేంద్రం పరిసరాలతో పాటు వర్గల్ నుంచి ములుగు సరస్వతి దేవాలయానికి వెళ్లే మార్గంలో వాహన తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన పలువురికి చలానాలు విధించారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరారం పోలీస్ స్టేషన్ పెట్రోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సత్యాగ్రహ దీక్షలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే

**మల్లిఖార్జున ఖర్గేకి జరిగిన అవమానంపై నిరసనగా**




**ఆగష్టు 14, సికింద్రాబాద్,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
ఆగష్టు నెల 8 వ తేదీన ఉత్తరాఖండ్ లోని హల్ద్వానీ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని కొందరు మతోన్మాదంతో, అంటరానితనం పేరిట గంగాజలంతో శుద్దీకరణ చేసి కుల వివక్ష, అంటరానితనం చూపడాన్ని నిరసిస్తూ టిపిసిసి ఆదేశాల మేరకు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, డిసిసి అధ్యక్షులు దీపక్ జాన్ అధ్యక్షతన నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని తన నిరసనను తెలిపి, బిజేపి పార్టీ చేస్తున్న కుల, మత రాజకీయాలను ఎండగడుతూ ఖర్గేకి జరిగిన అవమానం దేశంలోని మొత్తం దళిత సమాజానికి జరిగినట్లు భావిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం వెంటనే సరైన విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, లేదంటే ప్రజలే బిజేపికి సరైన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కోట నీలిమ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గార్లు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర

**పార్టీ అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహణ**


**కార్యక్రమంలో పాల్గొన్న కొంపల్లి బీజేపీ నాయకులు**

**ఆగష్టు 14, ట్యాంక్ బండ్ (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి) :**
హర్ గర్ తిరంగ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు ఆధ్వర్యంలో, కేంద్ర మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ మరియు మల్కాజిగిరిర్ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా నిర్వహించిన తిరంగ ర్యాలీ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నాను. మువ్వెన్నల మూడు రంగుల జెండా పట్టుకుని కదిలిన యువతి, యువకులు, మహిళలు, వివిధ రంగాలలోని ప్రముకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి బీజేపీ నాయకులు నరసింహ,శంకర్ నాయక్, మధు, మహేందర్, నర్సింగ్ రావు, శేఖర్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో సత్తాచాటిన బ్రిలియంట్ పూర్వ విద్యార్థి

**ట్రిపుల్ఐటీలో సాయిచరణ్‌కు సీటు.. ఘనంగా సన్మానం**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం పట్టుదల, క్రమశిక్షణతో చదివితే జాతీయ స్థాయిలో అద్భుత విజయాలు సాధించవచ్చని మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం రామకుంట తండాకు చెందిన టి. సాయిచరణ్ నిరూపించాడు.జేఈఈ మెయిన్స్‌లో జాతీయస్థాయి ర్యాంకు సాధించిన సాయిచరణ్ పంజాబ్‌లోని జలంధర్ ట్రిపుల్ఐటీలో సీటు సంపాదించాడు. ఈ సందర్భంగా బ్రిలియంట్ హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

**పూర్వ విద్యార్థికి ఘన సన్మానం**

సాయిచరణ్ విజయాన్ని అభినందిస్తూ బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ వకంతుల అప్పారావు ఆయనను ఘనంగా సన్మానించారు. ఉన్నత విద్య కోసం జలంధర్ వెళ్లనున్న సాయిచరణ్‌కు ప్రయాణ ఖర్చుల నిమిత్తం తన వంతుగా ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించారు.గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయస్థాయి విద్యాసంస్థలో సీటు సాధించడం సాయిచరణ్ ప్రతిభకు నిదర్శనమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. అతని విజయం భవిష్యత్ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆకాంక్షించారు.

# చేవెళ్ల దాబా ఘటనపై టీఆర్‌పీ పోరుబాట

**బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్**



**చేవెళ్ల, ఆగస్టు 14 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** చేవెళ్ల దాబాలో బీసీ కుటుంబంపై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) రంగారెడ్డి జిల్లా నాయకులు చేవెళ్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పోలీసులకు వినతిపత్రం అందజేశారు. దాడికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న కానిస్టేబుల్ వీరరెడ్డిపై సమగ్ర విచారణ జరిపి కఠినమైన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులే ప్రజలపై దాడులకు పాల్పడే పరిస్థితులు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం టీఆర్‌పీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఘటన వివరాలను తెలుసుకున్నారు. బాధితులకు ధైర్యం చెప్పి, న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముద్దెంగూడెం జనార్ధన్ ముదిరాజ్, బండారు విజయలక్ష్మి, వనం పద్మ, అడ్వకేట్ కూనుకుర్తి అశోక్, కావలి శంకర్ ముదిరాజ్, మొగుడంపల్లి రాజు, సబ్బగారి రాజు, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య, జయరాజ్, జంగయ్య, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీరాములు, గుండాల శ్రీనివాస్, నెలటా మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.“అన్యాయంపై ప్రశ్నిస్తాం.. బాధితులకు అండగా నిలబడతాం.. న్యాయం జరిగే వరకు పోరాడతాం” అని టీఆర్‌పీ నాయకులు స్పష్టం చేశారు.

# వార్డు 3 ప్రభుత్వ పాఠశాలలో తిరంగా ర్యాలీ

**కార్యక్రమంలో పాల్గొన్న భానుక నర్మదా మల్లికార్జున్**



**ఆగష్టు 14, మడ్ ఫోర్ట్ (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** సికింద్రాబాద్ జిల్లా బి.జె.పి.పార్టీ ఉపాధ్యక్షులు, బి.ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మడ్‌ఫోర్ట్ (వార్డ్-3) లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన తిరంగా త్రివర్ణ పతాక ర్యాలీలో కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు బానుకా నర్మదా మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ ర్యాలీలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఉత్సాహవంతులైన విద్యార్థులు, బి.జె.పి. సీనియర్ నాయకులు, మహిళా మోర్చా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ ర్యాలీ దేశభక్తి స్ఫూర్తిని ప్రదర్శించి, జాతీయ గర్వం, ఐక్యత మరియు మన మాతృభూమిపై ప్రేమ వంటి విలువలను అలవర్చుకోవడానికి విద్యార్థులను ప్రేరేపించిందని ఈ సందర్భంగా భానుక నర్మదా మల్లికార్జున్ తెలిపారు.

విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
“ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం” అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

# ప్రధాన రోడ్లపై చెత్త నిల్వలు.. ప్రజల ఆరోగ్యాలతో ఆటలు

**రోజులు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు.. ప్రజల్లో ఆగ్రహం**

**హస్మత్‌పేట్, ఆగస్టు 14 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):** ప్రధాన రహదారులపై చెత్త నిల్వలు పేరుకుపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని సికింద్రాబాద్ సర్కిల్-3, ఓల్డ్ బోయిన్‌పల్లి 264వ డివిజన్‌లో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ కమాన్ ఎదురుగా గత కొన్ని రోజులుగా చెత్త పేరుకుపోయింది.చెత్త నిల్వల కారణంగా ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది చెత్త వేసే ప్రాంతం కాదని, ఒకటి రెండు చెత్త డబ్బాలు ఏర్పాటు చేసి మిగిలిన చెత్తను వాటి చుట్టుపక్కలే వేయడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని చెబుతున్నారు.గతంలో కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో ఉన్నప్పుడు ఇలాంటి సమస్యలు పెద్దగా ఉండేవి కావని, ప్రస్తుతం మల్కాజిగిరి జోన్‌లోకి వచ్చిన తర్వాత సమస్యలు మరింత పెరిగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమీపంలోనే చెత్త సేకరణ కేంద్రం (డంపింగ్ యార్డు) ఉన్నప్పటికీ ప్రధాన రహదారి పక్కన చెత్త పేరుకుపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడుతున్నారు

**ఆలయం, మసీదు, పాఠశాల, ఆసుపత్రి సమీపంలో చెత్త**



చెత్త పేరుకుపోతున్న ప్రాంతానికి పక్కనే మసీదు, ఎదురుగా ఆంజనేయ స్వామి దేవాలయం, ప్రభుత్వ పాఠశాల, వైద్య ఆసుపత్రి భవనం ఉన్నాయి. అదేవిధంగా ప్రతి శుక్రవారం ఇక్కడ కూరగాయల మార్కెట్ కూడా నిర్వహిస్తారు. ఇలాంటి జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాన్ని చెత్త సేకరణ కేంద్రంగా మార్చడం సరికాదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారులు, ప్రజలు నడిచే ప్రాంతాల్లో చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసేవారిపై భారీ జరిమానాలు విధించాలని, అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ పెంచాలని సూచిస్తున్నారు.అలాగే సామాజిక మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని కోరుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపాలని, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకుని ఇలాంటి చెత్త నిల్వ ప్రాంతాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కాలనీ, బస్తీ ప్రజలు, కాలనీ అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

# పటాన్చెరులో ఘనంగా గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు


**250 మందికి పైగా యువకుల రక్తదానం..**

**ఉచిత వైద్య శిబిరం, అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ**


**భారీ సంఖ్యలో పాల్గొన్న జిఎంఆర్, జివిఆర్ యువసేన సభ్యులు**

**గూడెం విష్ణువర్ధన్ రెడ్డి సేవలను స్మరించుకున్న నాయకులు**

**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14 :** పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పెద్ద కుమారుడు కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి 37వ జయంతి వేడుకలను జిఎంఆర్, జివిఆర్ అభిమానులు, స్నేహితులు ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ విష్ణువర్ధన్ రెడ్డి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.జయంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిఎంఆర్ యువసేన, జివిఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి పైగా యువకులు రక్తదానం చేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీనివాస్ పర్యవేక్షించారు.అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నిరుపేద ప్రజలకు అన్నదానం



నిర్వహించారు. బ్లాక్ ఆఫీస్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు.అనంతరం అభిమానులు, సన్నిహితులు, యువసేన సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. గూడెం విష్ణువర్ధన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా ఎదుగుతున్న క్రమంలో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రజా సేవ పట్ల ఆయనకున్న ఆసక్తి, స్నేహశీలత, సేవా భావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి ఆశయాలు, ఆదర్శాలను ముందుకు




తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయన జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, రామచంద్రారెడ్డి, పృథ్వీరాజ్, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నిధులు, ఖర్చులపై గ్రామ సభలో వాడీవేడి చర్చ

**సమాచారం ఇవ్వడం లేదంటూ సర్పంచ్‌ను నిలదీసిన వార్డు సభ్యుడు**

**నర్సింహులపేట, ఆగస్టు 14 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** నర్సింహులపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలో పంచాయతీ నిధులు, అభివృద్ధి పనుల ఖర్చులపై వాడీవేడి చర్చ జరిగింది. సర్పంచ్ పెదమాముల యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో పంచాయతీ కార్యదర్శి అశోక్ నిధులు, అభివృద్ధి పనులు, అంచనా వ్యయాల వివరాలను వెల్లడించారు.జనరల్ ఫండ్ కింద సుమారు రూ.32 లక్షలు, 6వ ఆర్థిక సంఘం నిధుల కింద సుమారు రూ.22 లక్షల అంచనా బడ్జెట్ ఉన్నట్లు కార్యదర్శి తెలిపారు. వీధి దీపాల విద్యుత్ బిల్లులు, పారిశుధ్య నిర్వహణ, మట్టి రోడ్లు, డ్రైనేజీ పనులు, మరమ్మతులు, అత్యవసర ఖర్చులు, గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్రాలీ స్థానంలో కొత్త ట్రాలీ కొనుగోలు తదితర అంశాలను వివరించారు.అయితే పాలకవర్గం ఆమోదం పొందిన అనంతరం తుది నిధులు, ఖర్చుల వివరాలను వెల్లడిస్తామని కార్యదర్శి అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా వార్డు సభ్యుడు గోపి.. గ్రామపంచాయతీకి వచ్చిన నిధులను ఏయే పనులకు ఎంత మేర ఖర్చు చేస్తున్నారో వార్డు సభ్యులకు పూర్తి సమాచారం ఇవ్వాలని సర్పంచ్‌ను ప్రశ్నించారు. నిధులు, పనుల వివరాలు పూర్తిగా తెలియజేయడం లేదని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.“సంతకాలు పెట్టమంటే సర్పంచ్‌పై నమ్మకంతో సంతకాలు పెడుతున్నాం. అంతే తప్ప నిధులు, ఖర్చులు, పనుల వివరాలు పూర్తిగా తెలియడం లేదు” అని గోపి పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై పాలకవర్గంలోని ప్రతి సభ్యుడికి పూర్తి సమాచారం



ఉండాలని కోరారు.నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని, వార్డు సభ్యులకు ముందుగానే పూర్తి వివరాలు అందించాలని పలువురు సభ్యులు కోరడంతో సభలో కొద్దిసేపు వాడీవేడి చర్చ జరిగింది. చివరికి పాలకవర్గం ఆమోదం అనంతరం తుది లెక్కలు, ఖర్చుల వివరాలను వెల్లడిస్తామని కార్యదర్శి అశోక్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాస యాకయ్య, ఏవో వినయ్‌కుమార్, వార్డు సభ్యులు, ఏఈఓ మౌనిక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూ.హెచ్.ఓ అలర్ట్: మళ్లీ ప్రపంచానికి మహమ్మారి గండం, వందల్లో శవాల దిబ్బలు

**కాంగోలో ఎబోలా విజృంభణ.**

**ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తం.. పెరుగుతున్న కేసులతో ఆందోళన.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్,కిన్షాసా, ఆగస్టు 14:** డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది. వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది. వ్యాధి నియంత్రణకు స్థానిక, అంతర్జాతీయ వైద్య బృందాలు చర్యలు చేపడుతున్నాయి.కాంగోలో వ్యాప్తి చెందుతున్న ఎబోలా వైరస్‌ను ‘బండిబుగ్యో’ రకంగా గుర్తించినట్లు సమాచారం. ముఖ్యంగా ఇటురి ప్రాంతంలో వైరస్ ప్రభావం అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. చిన్నారులు, మహిళలు సహా పలువురు వైరస్ బారినపడుతున్నట్లు సమాచారం.

**వైద్య సేవలకు ఆటంకాలు:**

సాయుధ ఘర్షణలు, అస్థిర పరిస్థితులు ఎబోలా నియంత్రణకు ప్రధాన సవాళ్లుగా మారుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వైద్య సిబ్బంది భద్రతకు ముప్పు ఏర్పడటంతో చికిత్స, వ్యాధి నిర్ధారణ, వైరస్ నియంత్రణ చర్యలకు అంతరాయం కలుగుతోంది. ప్రజల్లో అవగాహన లోపం కూడా సమస్యను మరింత క్లిష్టతరం చేస్తోంది.

**శరీర ద్రవాల ద్వారా వ్యాప్తి:**

ఎబోలా వైరస్ సోకిన వ్యక్తి రక్తం, చెమట, వాంతులు, ఇతర శరీర ద్రవాలతో ప్రత్యక్ష సంబంధం ద్వారా మనుషులకు వ్యాపిస్తుంది. అధిక జ్వరం, ఒళ్లు నొప్పులు, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించవచ్చు. తీవ్ర పరిస్థితుల్లో రక్తస్రావం, అవయవాల పనితీరు దెబ్బతినే ప్రమాదం ఉంది.వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించడం, బాధితులకు తక్షణ వైద్యం అందించడం, వైరస్ వ్యాప్తిని అడ్డుకునే జాగ్రత్తలు పాటించడం అత్యంత కీలకమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కాంగోలో పరిస్థితిపై డబ్ల్యూహెచ్ఓతో పాటు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయి.



# జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన: టిడబ్ల్యూజేఎఫ్ నేతలు

**జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్య పోరాటం: టిడబ్ల్యూజేఎఫ్**

**పటాన్‌చెరు టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీకి ఘన సన్మానం**

**జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం.. హక్కుల సాధనకు సమష్టి పోరాటం**

**అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇవ్వాలి: టిడబ్ల్యూజేఎఫ్**

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటిత ఉద్యమమే మార్గం**

**పటాన్‌చెరు టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభ.. నూతన కమిటీకి ఘన స్వాగతం**

**ఐక్యతతో ముందుకు.. హక్కుల సాధనకు జర్నలిస్టుల సంకల్పం**

**నూతన కమిటీకి అభినందనలు.. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలి**

**సంఘటితంగా సాగుదాం.. జర్నలిస్టుల హక్కులు సాధిద్దాం: టిడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**ఐడిఏ బొల్లారం, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14 :**
జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమం కోసం ఐక్యంగా పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటిత ఉద్యమాలే బలమైన మార్గమని వారు పేర్కొన్నారు.టిడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు డివిజన్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా బొల్లారంలోని కేఎస్ఎన్ బాంక్వెట్ హాల్‌లో డివిజన్ ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. నూతన అధ్యక్షుడు బాదిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యంతో పాటు కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

**ఐక్యతతోనే హక్కుల సాధన**

ఎల్గోయి ప్రభాకర్‌లి టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు




ఎల్గోయి ప్రభాకర్ మాట్లాడుతూ, జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోగలరన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు టిడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. వృత్తి గౌరవాన్ని కాపాడుకుంటూ జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం మరింత బలంగా పనిచేస్తుందన్నారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి: సీలంకోటి సురేందర్**

టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సీలంకోటి సురేందర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, గృహ స్థలాలు, పెన్షన్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధనలో ఐక్యతే ప్రధాన బలమని అన్నారు.

**అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ఇవ్వాలి: ఏడుదొడ్ల సుదర్శన్ రెడ్డి**

టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ ఏడుదొడ్ల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలను మరింత విస్తరించాలని కోరారు.

**సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటం: రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు.**

టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు మాట్లాడుతూ, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటం అవసరమన్నారు. డివిజన్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టుల సమస్యలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నూతన కమిటీ జర్నలిస్టులందరినీ కలుపుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

**నూతన కమిటీకి అభినందనలు: మేకల కృష్ణ.**

టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల కృష్ణ మాట్లాడుతూ, పటాన్‌చెరు డివిజన్ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారం కోసం నాయకత్వం చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రతి జర్నలిస్టుకు సంఘం అండగా నిలవాలని, ఐక్యతను మరింత బలోపేతం చేయాలని అన్నారు.

**జర్నలిస్టులకు అందుబాటులో ఉంటాం.**

నూతన అధ్యక్షుడు బాదిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యం మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా, రాష్ట్ర నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తామని తెలిపారు.

**కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు..**

ఈ అభినందన సభతో పాటు జర్నలిస్టుల ఐక్యత, సంఘ బలోపేతం కోసం కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించిన డివిజన్ ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, రామకృష్ణలను టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా, రాష్ట్ర కార్యవర్గ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో వారు చూపిన చొరవ, సమన్వయం అభినందనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘటితంగా ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషిని జిల్లా, రాష్ట్ర నాయకత్వం ప్రశంసించింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ సలహాదారులు వాసుదేవ్,. నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కావేరి విశ్వవిద్యాలయంలో ఘనంగా ‘అభ్యుదయ-2026’

**నూతన ఇంజినీరింగ్ విద్యార్థులకు స్వాగతం.. నైపుణ్యాల అభివృద్ధిపై నిపుణుల సూచనలు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, సిద్దిపేట జిల్లా:**
కావేరి విశ్వవిద్యాలయంలో నూతనంగా చేరిన ప్రథమ సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ ‘అభ్యుదయ-2026’ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నూతన విద్యా ప్రయాణానికి శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విద్యా విధానం, విలువలు, అవకాశాలు, బాధ్యతలు, భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కావేరి విశ్వవిద్యాలయ ఛాన్సలర్, కావేరి సీడ్స్ చైర్మన్ జి.వి. భాస్కర్ రావు, మణిపూర్ విశ్వవిద్యాలయ గౌరవ ఛాన్సలర్ టి. తిరుపతి రావు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ వి. ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ముఖ్యంగా కృత్రిమ మేధ (ఎ.ఐ), ఆధునిక డిజిటల్ సాంకేతికతలను



అందిపుచ్చుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలు, నైతికత, సృజనాత్మకత, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని అన్నారు.కావేరి విశ్వవిద్యాలయాన్ని దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో ఒకటిగా, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఛాన్సలర్ జి.వి. భాస్కర్ రావు తెలిపారు. ప్రాక్టికల్ విద్య, పరిశ్రమల అనుసంధానం, టీమ్‌వర్క్, ఆవిష్కరణలు, అంతర్జాతీయ అవకాశాలకు అనుగుణమైన నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ వి. ప్రవీణ్ రావు మాట్లాడుతూ ఆవిష్కరణలు, బహుళ విభాగాల అభ్యసనం, సమస్య పరిష్కారం, సాంకేతిక ఆధారిత విద్యకు విశ్వవిద్యాలయం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు కేవలం సాంకేతికతను వినియోగించేవారిగా కాకుండా సాంకేతికతను సృష్టించే ఆవిష్కర్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు విశ్వవిద్యాలయంలోని విద్యా కార్యక్రమాలు, మౌలిక వసతులు, పరిశోధన, పరిశ్రమల ఆధారిత కార్యక్రమాలు, ఆవిష్కరణలు, వ్యక్తిత్వ వికాసానికి ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కావేరి సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డాక్టర్ జి. పవన్, సి. వంశీధర్, మిథున్ చంద్, సబ్‌ఇన్‌స్పెక్టర్ జె. ఆరోగ్యం, రిజిస్ట్రార్ డాక్టర్ బి. శ్రీనివాసులు, డైరెక్టర్ పోల్సాని హర్ష రావు, డీన్లు డాక్టర్ కొండ శ్రీనివాస్, డాక్టర్ జి. పుష్పకథ, డాక్టర్ సునీతా మెహతా, సీనియర్ ప్రొఫెసర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో


# ఘనంగా శ్రీ గోదాదేవి తిరునక్షత్రోత్సవం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం శుక్రవారం శ్రీ గోదాదేవి అమ్మవారి తిరునక్షేత్రోత్సవం పర్వదినాన్ని పునస్కరించుకుని ఆలయంలో ఉదయం ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాస చార్యులు శ్రీ స్వామి వారికి శ్రీ గోదాదేవి అమ్మవారికి శ్రీ పద్మావతి అమ్మవారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రాలతో పూలమాలలతో శోభాయమానంగా అలంకరించి అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ గోదాదేవి అమ్మవారి గురించి ఈ విధంగా భక్తులకు తెలియజేశారు గోదాదేవి అమ్మవారు ధనుర్మాసంలో భక్తితో దీక్షగా వ్రతమాచరించి తిరుప్పావై పాశురాలతో భక్తి మార్గాన్ని ప్రబోధించి శ్రీరంగనాధుని చేపట్టిన ఆండాళ్ శ్రీ గోదాదేవి జన్మించిన ఈ తిథినాడు ఆ దేవతను పూజించి అనుగ్రహాన్ని పొందితే శ్రీమన్నారాయణ కూడా వారిని అనుగ్రహిస్తాడని ఈ సందర్భంగా భక్తులకు తెలియజేశారు. అనంతరం పంచ ప్రసాదాలతో శ్రీ స్వామి వారికి అమ్మవార్లకు నైవేద్య నివేదనలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# అయ్యప్ప స్వామి ఆలయ గర్భగుడి స్లాబ్ పనులకు శ్రీకారం

**నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**అమీన్‌పూర్, ఆగస్టు 14 (హైదరాబాద్ పల్స్ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ గర్భగుడి స్లాబ్ నిర్మాణ పనులను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా గర్భగుడి స్లాబ్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు మల్లేష్, గోపాల్, చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టొద్దు.. గట్టి దెబ్బ కొడతాం: పాక్‌కు అజిత్ దోవల్ హెచ్చరిక



**హైదరాబాద్ పల్స్ న్యూస్,న్యూఢిల్లీ, ఆగస్టు 14:**
భారత సహనాన్ని బలహీనతగా భావించవద్దని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాకిస్థాన్‌ను హెచ్చరించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా భారత్ బలంగా స్పందించేందుకు సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌పై తొలిసారిగా స్పందించిన దోవల్.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పీఓకేలోని కీలక ఉగ్ర స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ ధీటుగా స్పందిస్తుందనే సందేశాన్ని ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి ఇచ్చామని అన్నారు.పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వ్యూహాలు, నిర్ణయ ప్రక్రియపై దోవల్ వివరాలతో కూడిన డాక్యుమెంటరీ త్వరలో ప్రసారం కానుంది.

# సింధు జలాలపై పాక్ ప్రధాని ఘాటు వ్యాఖ్యలు

**భారత్‌కు హెచ్చరికలు జారీ చేసిన షెహబాజ్ షరీఫ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్,ఇస్లామాబాద్, ఆగస్టు 14:** సింధు జలాల ఒప్పందం అంశంలో భారత్‌పై పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌కు చెందాల్సిన నీటి వాటాలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. తమ హక్కుగా భావించే ప్రతి నీటి బొట్టును సాధించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా యాద్గార్-ఎ-ఫతాలో జరిగిన కార్యక్రమంలో షెహబాజ్ షరీఫ్ ప్రసంగించారు. తమ దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగించే చర్యలను సహించబోమని, భవిష్యత్తులో పాకిస్తాన్ భూభాగంపై దాడికి ఎవరైనా ప్రయత్నిస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.సింధు జలాల అంశాన్ని పాకిస్తాన్‌కు అత్యంత కీలకమైనదిగా అభివర్ణించిన ఆయన.. తమకు దక్కాల్సిన ప్రతి నీటి బొట్టును రెడ్‌లైన్‌గా పరిగణిస్తున్నామని అన్నారు. భారత్ ఏకపక్ష నిర్ణయాలతో ప్రాంతీయ శాంతికి విఘాతం కలిగిస్తోందని ఆరోపించారు.జమ్మూ కశ్మీర్ అంశంపైనా షరీఫ్ తన పాత వైఖరినే పునరుద్ఘాటించారు. కశ్మీరీలకు రాజకీయ, దౌత్య, నైతిక మద్దతు కొనసాగుతుందని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. సౌదీ అరేబియా, టర్కీలతో కుదిరిన త్రైపాక్షిక రక్షణ ఒప్పందాన్ని కూడా షరీఫ్ ప్రస్తావించారు. మూడు దేశాల్లో ఏదైనా ఒక దేశంపై దాడి జరిగితే దానిని కూటమిపై జరిగిన దాడిగా పరిగణించి సంయుక్తంగా ఎదుర్కొంటామని తెలిపారు.పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్--పాకిస్తాన్ మధ్య సంబంధాలు మరింత ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో షరీఫ్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# డోర్నకల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు డిమాండ్

### విద్యార్థుల సమస్యను ఎమ్మెల్యే జాటోత్ రామచంద్ర నాయక్ దృష్టికి తీసుకెళ్లిన డీఎస్ శ్రీనివాస్ యాదవ్



**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** ఉన్నత విద్య కోసం డోర్నకల్ విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితికి శాశ్వత పరిష్కారం చూపాలని డీఎస్ శ్రీనివాస్ యాదవ్ కోరారు. పట్టణంలో ఇంటర్, డిగ్రీ కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వే2న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో డీఎస్ శ్రీనివాస్ యాదవ్ ఈ సమస్యను ఎమ్మెల్యే జాటోత్ రామచంద్ర నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. పదో తరగతి అనంతరం ఇంటర్, ఇంటర్ తర్వాత డిగ్రీ విద్య కోసం విద్యార్థులు ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లడం వల్ల ప్రయాణ ఖర్చులు, ఇతర ఖర్చులు పెరిగి పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకుండా డోర్నకల్‌లోనే ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. డోర్నకల్‌తో పాటు పరిసర గ్రామాలు, తండాల విద్యార్థులకు కూడా స్థానిక కళాశాలల ఏర్పాటుతో ప్రయోజనం కలుగుతుందని డీఎస్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో విద్యకు ప్రాధాన్యత ఇచ్చి, డోర్నకల్‌లో కళాశాలల ఏర్పాటుకు ఎమ్మెల్యే జాటోత్ రామచంద్ర నాయక్ ప్రభుత్వ స్థాయిలో చొరవ చూపాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్ కోసం చదువు అందుబాటులోకి రావాలి.. ఉన్నత విద్య కోసం ప్రతి విద్యార్థి ఊరు దాటాల్సిన పరిస్థితి మారాలి" అని డీఎస్ శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. డీఎస్ శ్రీనివాస్ యాదవ్ కోరిక మేరకు త్వరలోనే ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్తానని చెప్పారు.

# సాయిగూడెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి : బీఆర్ఎస్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలోని పలు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు సమస్యలను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు.గ్రామంలోని మోరీలను శుభ్రం చేయడంతోపాటు పనిచేయని వీధి దీపాలను బాగు చేయాలని కోరారు. గ్రామంలో కుక్కల బెడదను నివారించాలని, సాయిగూడెం--మందనపల్లి రహదారిపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రవేశ మార్గాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అడ్డగోలుగా ఉన్న స్పీడ్ బ్రేకర్లను క్రమబద్ధీకరించాలని కోరారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా మోరీలపై ఉన్న ఆక్రమణలను తొలగించి మురుగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని, పాడుబడ్డ ఇళ్లలో వినియోగంలో లేని నల్లా కనెక్షన్లకు డమ్మీలు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టాలని కోరారు. సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కార్యదర్శి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బీజని బాల్‌రాజు, కొండ చంద్రారెడ్డి, ముద్దేపాక నరసయ్య, గంగాధరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జోగ్య తండాలో ఘనంగా గ్రామసభ.. అభివృద్ధి ప్రణాళికలకు ఆమోదం

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని జోగ్య తండా గ్రామపంచాయతీలో శుక్రవారం సాధారణ గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పలు అంశాలపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు విస్తృతంగా చర్చించారు. గ్రామాభివృద్ధి ప్రణాళికతో పాటు మహిళా గ్రామసభ, బాలసభలను నిర్వహించి గ్రామంలో నెలకొన్న సమస్యలను చర్చించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, మురుగునీటి కాలువలు, విద్య, వైద్యం, మహిళల సాధికారత, బాలల సంక్షేమానికి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ పలు తీర్మానాలను ఆమోదించారు. గ్రామంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజలకు



అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మహిళలు, చిన్నారుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించి, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలను చేపట్టాలని నిర్ణయించారు. గ్రామసభ విజయవంతంగా నిర్వహించడంలో సర్పంచ్ డాక్టర్ చందావత్ రమేష్, ఉపసర్పంచ్ సూర్య, పంచాయతీ కార్యదర్శి శశిధర్ రెడ్డి, బిల్ కలెక్టర్ గుగులోత్ రామ్, అధ్యక్షుడు శివరాం, వార్డు సభ్యులు సహకరించారు. గ్రామ ప్రజలు, యువత, మహిళలు, పాఠశాల విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయురాలు కవిత, అంగన్వాడీ ఉపాధ్యాయులు లలిత, శారద, వైద్యశాఖ సిబ్బంది రమ్య, మరెమ్మ, భారతి, నీలవేణి, వీఓ అధ్యక్షుడు బాసు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు సమావేశంలో పాల్గొని తమ సూచనలు అందించారు. గ్రామాభివృద్ధి కోసం నిర్వహించిన గ్రామసభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమన్వయంతో ముందుకు సాగితే జోగ్య తండా మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.

# రాహుల్ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం

### ప్రధాని మోదీ, విదేశాంగ విధానంపై వ్యాఖ్యలను ఖండించిన రక్షణ మంత్రి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, భారత విదేశాంగ విధానంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరంగా ఉన్నాయని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏ ప్రతిపక్ష నేత కూడా ఇంతటి అసభ్యకరమైన రీతిలో వ్యవహరించడాన్ని చూడలేదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.ప్రధాని మోదీపై రాహుల్ గాంధీకి వ్యక్తిగత అభిప్రాయాలు ఉండొచ్చని, అయితే ప్రధానిపై విమర్శలు చేసే క్రమంలో దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా మాట్లాడటం సరికాదని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. దేశాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రధాని మోదీ దీర్ఘకాలంగా దేశ సేవకు అంకితమై పనిచేస్తున్నారని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్య వైఖరితో లోక్‌సభ ప్రతిపక్ష నేత పదవి హుందాతనాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ చరిత్రను ప్రస్తావిస్తూ.. స్వాతంత్ర్యోద్యమం, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన పలువురు ప్రముఖుల వారసత్వాన్ని ఆ పార్టీ చెప్పుకుంటుందని రాజ్‌నాథ్ సింగ్



గుర్తుచేశారు. అయితే ప్రస్తుత రాజకీయ వ్యాఖ్యానాల్లో ఉపయోగిస్తున్న భాష ఆ వారసత్వానికి తగినదేనా? అని ప్రశ్నించారు.

# చేయూత పెన్షన్ పథకానికి నూతన దరఖాస్తుల స్వీకరణ

**అర్హులైన వారు ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకంలో భాగంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన లబ్ధిదారుల నుంచి నూతన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనట్లు ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బిజన బాలమణి భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు చేయూత అందించే ఉద్దేశంతో పెన్షన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటివరకు పెన్షన్ పొందని అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల ఆగస్టు 31వ తేదీలోగా ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు. అర్హత కలిగిన వారు ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.వితంతు పెన్షన్‌కు నూతన అప్లికేషన్ ఫారం, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, భర్త మరణ ధృవపత్రంతో పాటు భర్త ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్, ఒక ఫొటో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్‌కు నూతన అప్లికేషన్ ఫారం, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఫోన్ నంబర్, ఒక ఫొటో సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఒంటరి మహిళల పెన్షన్‌కు నూతన అప్లికేషన్ ఫారం, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, సంబంధిత ధృవపత్రం, కుల ధృవపత్రం జిరాక్స్, ఆధార్ ధృవపత్రం జిరాక్స్, ఫోన్ నంబర్, ఒక ఫొటో తదితర అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ




పథకాలు అందేలా మున్సిపాలిటీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చైర్‌పర్సన్ బిజన బాలమణి భాస్కర్ తెలిపారు. అర్హత ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని గడువు లోపు దరఖాస్తులు సమర్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రాజకీయాల్లో బీసీల రాజ్యాధికార పోరు"సర్జికల్ స్ట్రైక్ 59"

### నాలుగు నియోజకవర్గాల గణాంకాలు విడుదల చేసిన టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, తెలంగాణ బ్యూరో :** హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన సర్జికల్ స్ట్రైక్ 59 లో భాగంగా మూడవ భాగం గణాంకాలను ఆయన విడుదల చేశారు.తాజాగా దుబ్బాక, పటాంచేరు, నర్సాపూర్ మరియు నారాయణఖేడ్ నియోజకవర్గాల్లోని సామాజిక వర్గాల వారీగా ఓటర్ల లెక్కలను మల్లన్న బహిర్గతం చేశారు. ఈ నియోజకవర్గాల్లో బీసీ ఓటర్ల సంఖ్య నిర్ణయాత్మక శక్తిగా ఉన్నప్పటికీ, కేవలం కొద్దిపాటి జనాభా ఉన్న రెడ్లు అధికారాన్ని చెలాయిస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

**1. దుబ్బాక నియోజకవర్గం: బీసీల కోటలో రెడ్డి ప్రాతినిధ్యం**

మొత్తం ఓటర్లు:1,98,158.
బీసీ ఓటర్లు:1,29,831 (దాదాపు 1.30 లక్షలు).
రెడ్డి ఓటర్లు:కేవలం 16,745.

దుబ్బాకలో బీసీ ఓటర్లే అత్యంత కీలకమైన నిర్ణాయక శక్తి అని మల్లన్న పేర్కొన్నారు. గతంలో ఐరేని లింగయ్య(బీసీ) 1978, 1983లో ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా గెలిచారని గుర్తు చేశారు.ప్రస్తుతం ఇక్కడ ముదిరాజ్ సామాజిక వర్గం అత్యంత బలంగా ఉందని, తలారి నవీన్, రమేష్ ముదిరాజ్ వంటి నాయకులు ఎమ్మెల్యే స్థాయి ప్రభావిత శక్తిని కలిగి ఉన్నారని అన్నారు. 2028లో ఇక్కడ బీసీ నాయకత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**2. పటాన్ చేరు నియోజకవర్గం: అపారమైన బీసీ ఓటు బ్యాంక్**

మొత్తం ఓటర్లు:3,97,307.
బీసీ ఓటర్లు:2,42,706,.
రెడ్డి ఓటర్లు:కేవలం 16,078.

పటాంచేరులో రెడ్డి సామాజిక వర్గం ఓట్లు కేవలం 16 వేలు మాత్రమే ఉన్నాయని, కానీ ఎమ్మెల్యేగా గూడెం మహిపాల్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారని మల్లన్న తెలిపారు. 2009లో నందీశ్వర్ గౌడ్ ఎమ్మెల్యేగా ఉన్నారని, ఆ తర్వాత బీసీలకు దక్కకుండా కుట్రలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటా శ్రీనివాస్ గౌడ్, నీలం మధు ముదిరాజ్ వంటి బలమైన బీసీ నాయకులు ఇక్కడ ఉన్నారని, నాయకత్వ సమన్వయ లోపం వల్లే బీసీలు ఓడిపోతున్నారని, రాబోయే ఎన్నికల్లో ఇక్కడ బీసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలవడం నల్లేరు మీద నడక లాంటిదని అన్నారు

**3. నర్సాపూర్ నియోజకవర్గం: పిడికెడు ఓట్లతో పెత్తనం**


మొత్తం ఓటర్లు:2,23,632.
బీసీ ఓటర్లు:1,45,000.
రెడ్డి ఓటర్లు:కేవలం 7,355.

నర్సాపూర్‌లో 1.45 లక్షల బీసీ ఓట్లు ఉంటే, కేవలం 7,355 ఓట్లు ఉన్న రెడ్డి సామాజిక వర్గం ఏకఛత్రాధిపత్యంగా ఏలుతోందని మల్లన్న మండిపడ్డారు,. మురళీ యాదవ్, ఆంజనేయులు గౌడ్, గాలి అనిల్ కుమార్ వంటి బలమైన బీసీ నాయకత్వం ఇక్కడ ఉన్నప్పటికీ, కుట్రలతో వారిని అణిచివేస్తున్నారని అన్నారు. బీసీలంతా ఒక్కటైతే ప్రత్యర్థులకు డిపాజిట్లు కూడా రావని రాబోయే ఎన్నికల్లో అది జరిగి తీరుతుందని అన్నారు.

4. నారాయణఖేడ్ నియోజకవర్గం: మారుతున్న రాజకీయ సమీకరణలు

మొత్తం ఓటర్లు: 2,31,255.
బీసీ ఓటర్లు: 1,41,286,.
రెడ్డి ఓటర్లు:కేవలం 9,358.

దశాబ్దాలుగా ఇక్కడ కొన్ని కుటుంబాలే రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నాయని మల్లన్న పేర్కొన్నారు.1.41 లక్షల బీసీ ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో నగేష్ యాదవ్, సురేష్ కుమార్ షెట్కార్, అభ్యండ అంజగౌడ్, సంఘప్ప వంటి నాయకులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు,. 2028లో నారాయణఖేడ్‌లో బీసీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు.తెలంగాణలో రెడ్డి, వెలమల రాజకీయ పతనం ప్రారంభమైందని, ఈ గణాంకాలతో బీసీల్లో చైతన్యం వస్తుందని



తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీ యువత, మేధావులు ఇకపై పదవుల కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన పని లేదని, బీసీలే పాలకులయ్యే రోజులు దగ్గరపడ్డాయని,ఆ మార్పు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీసుకొచ్చి చూపిస్తుందని అన్నారు. బీసీ యువత, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు, మహిళలు అందరూ బీసీల కోసం పుట్టిన తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# ఉగ్రవాదంపై రాజీ లేదు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

## సింధు జలాల ఒప్పందం నిలిపివేతను సమర్థించిన రాష్ట్రపతి

**హైదరాబాద్ పల్స్ న్యూస్,న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులు తమ చర్యలకు తగిన పరిణామాలను ఎదుర్కోవాల్సిందేనని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పష్టం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆమె దేశ భద్రత, ఉగ్రవాదం, ఆర్థిక ప్రగతి తదితర అంశాలను ప్రస్తావించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్తాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం జాతీయ ప్రయోజనాలకు, ముఖ్యంగా రైతుల ప్రయోజనాలకు సంబంధించిన నిర్ణయాత్మక చర్యగా రాష్ట్రపతి అభివర్ణించారు. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారు ఎక్కడ ఉన్నా పరిణామాలను ఎదుర్కోవాల్సిందేనని హెచ్చరించారు. ఉగ్రవాదంపై భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోదని స్పష్టం చేశారు.

**ఆపరేషన్ సిందూర్‌తో సత్తా**

ఆపరేషన్ సిందూర్ భారత సాయుధ దళాల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఉగ్రవాద నెట్‌వర్క్‌లపై కచ్చితమైన దాడులు నిర్వహించే సామర్థ్యం భారత సైన్యానికి ఉందని ఈ ఆపరేషన్ నిరూపించిందన్నారు.

**నక్సలిజం నిర్మూలన దిశగా అడుగులు**

దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముర్ము తెలిపారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న బస్తర్ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయని పేర్కొన్నారు.

**ఆర్థిక ప్రగతిపై ప్రశంస**

ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, అస్థిరత, ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధిని సాధిస్తోందని రాష్ట్రపతి తెలిపారు. గత దశాబ్దంలో కోట్లాది మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. ఉచిత రేషన్ పథకం ద్వారా కోట్లాది ప్రజలకు ఆహార భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్కరూ న్యాయానికి దూరం కాకుండా చూడటం న్యాయవ్యవస్థతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పష్టం చేశారు



# యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధికి ధర్మకర్తల మండలి కీలక నిర్ణయాలు

### రూ.43.12 కోట్లతో దీక్షాపరుల మండపం.. ఆన్‌లైన్ సేవలకు టీసీఎస్ సహకారం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
యాదగిరిగుట్ట దేవస్థానం గౌరవ ధర్మకర్తల మండలి రెండో సమావేశం ప్రెసిడెన్షియల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో మొత్తం 26 అంశాలతో పాటు మరో ఐదు టేబుల్ అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. భక్తుల సౌకర్యాలు, దేవస్థానం అభివృద్ధి, పారదర్శక పాలనకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొండపైన పుష్కరిణి వద్ద భక్తుల సౌకర్యార్థం సుమారు రూ. 43.12 కోట్ల వ్యయంతో దీక్షాపరుల మండపం నిర్మించేందుకు ఆమోదం తెలిపారు. బాలాలయం స్థలంలో సుమారు రూ. 9.87 కోట్లతో నిత్య కళ్యాణ మండపం, రాయిగిరి వద్ద ప్రస్తుత ఆర్చ్ స్థానంలో సుమారు రూ. 3.16 కోట్లతో భారీ ఆర్చ్ నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. ఈ రెండు నిర్మాణాలను ధర్మకర్తల మండలి చైర్మన్ డా. ఎం. సత్యనారాయణ రెడ్డి స్వంత ఖర్చులతో చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.

**వేద పాఠశాల, విశ్వవిద్యాలయం, మోడల్ గోశాల**

దేవస్థానం పరిసర ప్రాంతంలో వేద పాఠశాల, విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు 40 ఎకరాల్లో మోడల్ గోశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అన్నప్రసాదం స్వీకరించే వారి సంఖ్యను ప్రస్తుత 1,500 నుంచి 2,000 మందికి పెంచేందుకు ఆమోదించారు. అన్నప్రసాదాల తయారీలో పరిశుభ్రత ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రూ. 18 లక్షలతో అవసరమైన పరికరాలను టెండర్ ద్వారా కొనుగోలు చేయనున్నారు.

**ఆన్‌లైన్ సేవలకు ప్రాధాన్యం**

ప్రముఖ దేవాలయాల్లో అమలవుతున్న విధానాలను అనుసరించి యాదగిరిగుట్ట దేవస్థానంలోనూ టీసీఎస్ సంస్థ సహకారంతో సమాచార సాంకేతిక సేవలు, ఆన్‌లైన్ సేవలు, ఆన్‌లైన్ టికెట్ వ్యవస్థ తదితర సౌకర్యాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అలాగే విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా దేవస్థానం అభివృద్ధికి వ్యూహాత్మక ప్రణాళిక రూపొందించేందుకు ఐఎస్బీ ప్రతినిధులను నియమించేందుకు ఆమోదం తెలిపారు.

**పారదర్శకతకు ప్రత్యేక కమిటీలు**

దేవస్థానంలో ఆర్థిక క్రమశిక్షణ, పనుల నాణ్యత, కొనుగోళ్లలో పారదర్శకత, దేవస్థాన ఆస్తుల సమర్థవంతమైన నిర్వహణ కోసం ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రత్యేక సబ్‌కమిటీలు, కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేవస్థానంపై ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యల్లో భాగంగా దేవస్థాన భవన సముదాయాలు, పార్కింగ్ ప్రాంతంలో 4 మెగావాట్ల సోలార్ గ్రిడ్ ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపారు.

**ప్రధాన కూడళ్లలో ఆధ్యాత్మిక విగ్రహాలు**

దేవస్థానం పరిసర ప్రాంతంలోని ప్రధాన కూడళ్లలో గరుడాళ్వార్, యాద ఋషి, శ్రీ రామానుజులు, ప్రహ్లాదుడు, శ్రీ ఆంజనేయ స్వామి రాతి విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వయోవృద్ధులు, మహిళలు, చిన్నారుల సౌకర్యార్థం కొండకింద దేవస్థానం అద్దె గదుల సమీపంలో రూ. 9 లక్షలతో రెండో కళ్యాణకట్ట నిర్మించేందుకు ఆమోదం తెలిపారు. ఈ నిర్మాణాన్ని ధర్మకర్తల మండలి సభ్యుడు శ్రీ గుండా మల్లయ్య స్వంత ఖర్చులతో చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.

**భక్తుల సౌకర్యాలకు మరిన్ని ఏర్పాట్లు**

కొండపైన వేంచేపు మండపం పక్కన డోనార్ ఎమినిటీ సెంటర్, బస్టాండ్ ఉత్తర భాగంలో పిలిగ్రిమ్ ఎమినిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆలయ దక్షిణ భాగంలో భక్తులకు స్పష్టంగా కనిపించేలా ఎలక్ట్రానిక్ శంఖు, చక్ర, నామాల లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ ఏర్పాటును ధర్మకర్తల మండలి సభ్యురాలు కొణిదెల సురేఖ స్వంత ఖర్చులతో చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కొండపైన విష్ణు పుష్కరిణి ప్రాంతాన్ని కోతుల బెడద నుంచి రక్షించేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ పనిని ధర్మకర్తల మండలి సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్ స్వంత ఖర్చులతో చేపట్టేందుకు ముందుకొచ్చారు. కొండకింద నుంచి కొండపైకి వచ్చే మెట్ల మార్గంలో భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో షెడ్ నిర్మాణం చేపట్టేందుకు సంబంధించిన ఎంఓయూకు కూడా ఆమోదం తెలిపారు.

**ప్రోటోకాల్ దర్శనంపై స్పష్టమైన నిబంధనలు**

ప్రోటోకాల్ పరిధిలో ప్రత్యేకంగా గుర్తింపు పొందిన ప్రముఖులు వ్యక్తిగతంగా ఆలయాన్ని సందర్శించినప్పుడు మాత్రమే ప్రోటోకాల్ దర్శనం ఏర్పాటు చేయాలని ధర్మకర్తల మండలి నిర్ణయించింది. ప్రముఖుల సిఫారసు లేఖలు లేదా ఫోన్ సందేశాల ఆధారంగా మాత్రమే వాహనాలను కొండపైకి అనుమతించడం లేదా దర్శనం కల్పించడం ఉండదని స్పష్టం చేసింది. నిర్దేశించిన నిబంధనల ప్రకారం సంబంధిత టికెట్లు పొందిన తర్వాతే దర్శనం, వాహన ప్రవేశానికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈ విధానం ద్వారా భక్తులందరికీ సమాన అవకాశాలు కల్పించడంతో పాటు దర్శన వ్యవస్థలో పారదర్శకత, క్రమశిక్షణ, నిబంధనల అమలు అవుతుందని ధర్మకర్తల మండలి పేర్కొంది.




# రోడ్డుపైనే మురికి నీరు.. ఇరువైపులా పిచ్చి మొక్కలు

## పట్టించుకోని అధికారులు.. ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, గ్రామస్తులు

**రాయికోడ్, ఆగస్టు 14 (మండల, హైదరాబాద్ పల్స్ న్యూస్):** రాయికోడ్ మండల పరిధిలోని కుస్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల చీమ్మాపూర్ రోడ్డు దుస్థితిపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై మురికి నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై మురికి నీరు నిలిచిపోవడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, పిచ్చి గడ్డి దట్టంగా పెరిగిపోవడంతో విషపురుగులు, పాములు సంచరించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు రోడ్డుపై నడవాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుపై చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు వృద్ధి చెందుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై నిలిచిన మురికి నీటిని తొలగించడంతో పాటు పిచ్చి మొక్కలు, పిచ్చి గడ్డిని తొలగించి రోడ్డును శుభ్రపరచాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



హైదరాబాద్ పల్స్

# జాతీయ అవార్డు గ్రహీత రాజేశ్వర్ కు ఘన సన్మానం

### శుభాకాంక్షలు తెలిపిన విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని జలాల్పురం గ్రామ లైన్మెన్ గా పనిచేస్తున్న బొట్ల రాజేశ్వర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు 2026 సంవత్సర మునకు ఇటీవల జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 19వ జాతీయ కాన్ఫరెన్స్ సదస్సులో భాగంగా జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతులమీదుగా అందుకున్నారు . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బొట్ల రాజేశ్వర్ ఒక ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మరియు ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల నమస్యలు పరిష్కారం కొరకు హక్కుల సాధనలో భాగంగా ముందుండి అనేక కార్యక్రమాలు చేపట్టిన సందర్భంలో ఈ అవార్డు రావడం చాలా సంతోషమని, భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం టీజీఎస్పీడీసీఎల్ ఏఈ సాయి దీప్ మరియు యావపూర్ సర్పంచ్ తారా, రాజు నాయక్ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు మరియు ఉద్యోగస్తులందరూ పాల్గొన్నారు

# దేశ ప్రజలకు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

### శుభాకాంక్షలు తెలిపిన మల్కాజ్గిరి జోన్ కరెస్పాండంట్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, ఓల్డ్ బోయిన్పల్లి :**
హైదరాబాద్ పల్స్ జాతీయ వీక్షకులకు, ఓల్డ్ బోయినపల్లి ప్రాంత ప్రజలకు, రాజకీయ నాయకులకు, తోటి మీడియా మిత్రులకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. దాదాపు రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాల ఫలితంగా భారత దేశం స్వాతంత్ర్యం పొందింది. ఆగస్టు 15న దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతంతో దేశభక్తిని చాటుకుంటారు. ఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధానమంత్రి జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, బాల గంగాధర్ తిలక్ తదితర అనేక మంది పోరాట యోధుల త్యాగాలను ఈ రోజు గుర్తు చేసుకుంటాం. స్వేచ్ఛతో పాటు దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్యం మరియు బాధ్యతాయుత పౌరసత్వాన్ని గుర్తుచేసే రోజు. స్వాతంత్ర్యం మన హక్కు మాత్రమే కాదు దాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చరిత్ర, స్వాతంత్ర్య పోరాటం, జాతీయ చిహ్నాలు, ఎర్రకోట వేడుకలు,రాజ్యాంగం, తెలంగాణకు సంబంధించిన అంశాలు ఇలా విస్తృతంగా తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా కరెస్పాండంట్ సంతోష్ కుమార్ పూదరి తెలిపారు.


# టైర్లతో ఆయిల్ తయారు చేసే కంపెనీనీ ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** బొమ్మలరామారం మండలం రంగపూర్ గ్రామ సమీపంలోని టైర్లతో ఆయిల్ తయారు చేసే కంపెనీనీ ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కంపెనీలో భారీగా నిల్వ ఉన్న టైర్లను, అక్కడ పనిచేస్తున్న కార్మికుల పరిస్థితిని పరిశీలించిన బీర్ల ఐలయ్య. కనీస భద్రతా జాగ్రత్తలు లేకుండా కార్మికులు పనిచేస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే. కంపెనీ నిర్వహణకు అనుమతులు ఉన్నాయా? లేదా? అనే పూర్తి సమాచారాన్ని రెండు, మూడు రోజుల్లో అందించాలని అధికారులను ఆదేశించారు. సరైన అనుమతులు లేకుండా కంపెనీ నిర్వహిస్తున్నట్లు తేలితే కంపెనీని మూసివేసేందుకు చర్యలు చేపడతామని బీర్ల ఐలయ్య స్పష్టం. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే కంపెనీ వల్ల ప్రజలకు ఇబ్బందులు, కాలుష్య సమస్యలు తలెత్తుతున్నాయా అనే అంశంపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశం. నిబంధనలు, అనుమతులు ఉల్లంఘించినట్లు తేలితే ఎలాంటి ఆలస్యం లేకుండా కంపెనీపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన. ప్రజల ఆరోగ్యం, భద్రతకు ముప్పు కలిగించే పరిశ్రమల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.

# వందేమాతరం 150 ఏళ్ల జాతీయ స్ఫూర్తి




**నా దేశం– నా బాధ్యత.. నా యువశక్తి – నా భారత శక్తి**

80 ఏళ్ల స్వాతంత్ర్య ప్రయాణం..వికసిత్ భారత్ 2047 కోసం యువశక్తి

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, తెలంగాణ బ్యూరో : 2026 ఆగస్టు 15 భారతదేశ చరిత్రలో ఒక మహత్తర మైలురాయి. స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోంది. ఇది కేవలం జాతీయ పండుగ మాత్రమే కాదు–ఎనిమిది దశాబ్దాల భారత ప్రస్థానాన్ని స్మరించుకుంటూ, 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి కొత్త సంకల్పం తీసుకునే సందర్భం.ఈ ఏడాది ప్రధాన దృష్టి "వికసిత్ భారత్ 2047 కోసం యువశక్తి" అనే భావన చుట్టూ సాగుతోంది. భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతలోనే ఉందనే సందేశాన్ని ఇది బలంగా చాటుతోంది.

**స్వాతంత్ర్యం – త్యాగాల ఫలితం**

భారతదేశానికి స్వాతంత్ర్యం ఒక్కరోజులో లభించలేదు. దశాబ్దాల పోరాటం, నిరసనలు, ఉద్యమాలు, జైలు జీవితం, త్యాగాలు, ప్రాణార్పణల ఫలితంగా స్వేచ్ఛా సూర్యోదయం జరిగింది. 1857 తిరుగుబాటు నుంచి స్వాతంత్ర్య సమరానికి కొత్త ఊపునిచ్చిన ఉద్యమాల వరకు భారతీయుల పోరాటం అనేక రూపాల్లో కొనసాగింది. సహాయ నిరాకరణ ఉద్యమం (1920), శాసనోల్లంఘన ఉద్యమం (1930), దండి మార్చ్, క్విట్ ఇండియా ఉద్యమం (1942) వంటి ఘట్టాలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలలో జాతీయ చైతన్యాన్ని మరింత బలపరిచాయి.మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహ మార్గంలో కోట్లాది భారతీయులను ఏకం చేయగా, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటానికి కొత్త స్ఫూర్తినిచ్చారు. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి విప్లవ వీరులు తమ ప్రాణాలను దేశానికి అంకితం చేశారు.ఝాన్సీ రాణి లక్ష్మీబాయి, మంగళ్ పాండే, లాలా లజపత్ రాయ్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ తదితర అనేక మంది మహనీయుల త్యాగాలు భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి.

స్వాతంత్ర్యం ఎలా వచ్చింది?

1947 జూన్ 3న అప్పటి వైస్రాయ్ లార్డ్ మౌంట్‌బాటెన్ భారత విభజనకు సంబంధించిన ప్రణాళికను ప్రకటించారు. అనంతరం ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్ట్, 1947 బ్రిటిష్ పార్లమెంట్‌లో ఆమోదం పొంది, జూలై 18న రాజ ఆమోదం పొందింది.ఈ చట్టం ప్రకారం 1947 ఆగస్టు 15 నుంచి బ్రిటిష్ పాలనకు ముగింపు పలికి, భారతదేశం మరియు పాకిస్తాన్ అనే రెండు స్వతంత్ర డొమినియన్లు ఏర్పడ్డాయి.1947 ఆగస్టు 14–15 అర్ధరాత్రి భారతదేశం స్వతంత్ర దేశంగా కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. రాజ్యాంగ సభలో జవహర్‌లాల్ నెహ్రూ చేసిన "ట్రస్ట్ విత్ డెస్టినీ" ప్రసంగం స్వతంత్ర భారతదేశ ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది.

**80 ఏళ్ల భారత ప్రస్థానం**

1947లో స్వాతంత్ర్యం పొందినప్పుడు భారత్ అనేక సవాళ్లను ఎదుర్కొంది. పేదరికం, నిరక్షరాస్యత, ఆహార కొరత, పారిశ్రామిక వెనుకబాటుతనం వంటి సమస్యలు దేశం ముందున్నాయి.అయితే రైతుల శ్రమ, శాస్త్రవేత్తల ప్రతిభ, సైనికుల త్యాగం, కార్మికుల కృషి, ఉపాధ్యాయుల సేవ, యువత శక్తితో భారత్ అనేక రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధించింది.హరిత విప్లవం నుంచి అంతరిక్ష పరిశోధన వరకు, అణుశక్తి నుంచి డిజిటల్ ఇండియా వరకు, సమాచార సాంకేతికత నుంచి స్టార్టప్ సంస్కృతి వరకు భారత్ తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోంది.

2026 దృష్టి – యువశక్తే దేశశక్తి

21వ శతాబ్దపు భారతదేశానికి యువతే అతిపెద్ద బలం. యువతలోని ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణ సామర్థ్యం దేశ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

విద్యార్థి ఒక ఆవిష్కర్త కావచ్చు.

యువకుడు ఒక పారిశ్రామికవేత్త కావచ్చు.

శాస్త్రవేత్త ఒక కొత్త సాంకేతికతను సృష్టించవచ్చు.

రైతు ఆధునిక వ్యవసాయానికి మార్గదర్శి కావచ్చు.

యువతి ఒక నాయకురాలిగా సమాజాన్ని మార్చవచ్చు.

అందుకే యువతను ఉద్యోగాల కోసం ఎదురుచూసే శక్తిగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించే శక్తిగా తీర్చిదిద్దాలి.

ఆత్మనిర్భర్ భారత్ – స్వదేశీ సామర్థ్యానికి ప్రతీక

వికసిత్ భారత్ నిర్మాణంలో ఆత్మనిర్భరత కీలకం. రక్షణ రంగం, తయారీ, సెమీకండక్టర్లు, అంతరిక్షం, డిజిటల్ సాంకేతికత వంటి రంగాల్లో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అత్యవసరం."దేశం కోసం తయారు చేయాలి, ప్రపంచం కోసం అందించాలి" అనే ఆలోచన యువతలో బలపడాలి.

హరిత భారతం – భవిష్యత్ తరాలకు బాధ్యత

అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక ప్రగతి కాదు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించడమే నిజమైన పురోగతి.

సౌరశక్తి, హరిత హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధనాలు, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ నియంత్రణ, చెట్ల పెంపకం, సుస్థిర జీవన విధానాలు–ఇవన్నీ భవిష్యత్ భారతదేశానికి అవసరం.

"ప్రకృతిని కాపాడటం అంటే భవిష్యత్తును కాపాడటం."

స్వదేశీ సాంకేతికత – డిజిటల్ శక్తివంతమైన భారత్

కృత్రిమ మేధస్సు, సెమీకండక్టర్లు, 6జి, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, అంతరిక్ష సాంకేతికత వంటి రంగాల్లో భారత్ ముందంజ వేయాల్సిన అవసరం ఉంది.అయితే సాంకేతిక అభివృద్ధితో పాటు డిజిటల్ బాధ్యత కూడా పెరగాలి. సైబర్ మోసాలు, తప్పుడు సమాచారం, డిజిటల్ వ్యసనాలు వంటి సమస్యలపై యువతతో పాటు ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలి.

**సమ్మిళిత అభివృద్ధి – అందరి భాగస్వామ్యం**

వికసిత్ భారత్ అంటే కొంతమంది మాత్రమే అభివృద్ధి చెందడం కాదు. గ్రామీణ ప్రజలు, రైతులు, మహిళలు, కార్మికులు, విద్యార్థులు, దివ్యాంగులు, స్వయం సహాయక బృందాలు, ఆశా కార్యకర్తలు, యువ ఆవిష్కర్తలు–ప్రతి ఒక్కరూ అభివృద్ధి ఫలాలను పొందాలి.

"సబ్‌కా సాథ్ – సబ్‌కా వికాస్" అనే భావనను ఆ చ ం ణ లో కి తీసుకురావడం ద్వారా మాత్రమే సమగ్ర బ ా ం త్ దే శా న్ని నిర్మించగలం.

**వందేమాతరం – 150 ఏళ్ల స్ఫూర్తి**

2026లో మరో చారిత్రక స ం ద ం ్ భ ం "వందేమాతరం" 150 ఏళ్ల స్ఫూర్తి. బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం భారత జాతీయోద్యమంలో దేశభక్తి, మాతృభూమి ప్రేమకు శక్తివంతమైన ప్రతీకగా నిలిచింది.స్వాతంత్ర్య సమరంలో ప్రజల్లో జాతీయ భావనను రగిలించిన ఈ గీతం 150 ఏళ్ల ప్రస్థానం మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తోంది–దేశభక్తి కేవలం నినాదంలో కాదు; దేశ నిర్మాణంలో కనిపించాలి.

వందేమాతరం శతదినోత్సవాల స్ఫూర్తిని యువత సేవ, బాధ్యత, సృజనాత్మకతగా మార్చుకోవాలి.

**2047 వైపు మన అడుగులు**

2026లో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న మనం 2047 వైపు చూస్తున్నాం. అప్పటికి స్వాతంత్ర్యానికి 100 సంవత్సరాలు పూర్తవుతాయి.

**అప్పటి భారతదేశం ఎలా ఉండాలి?**

పేదరికం లేని భారత్ కావాలి.

నిరక్షరాస్యత లేని భారత్ కావాలి, అవకాశాల్లో సమానత్వం ఉండాలి, మహిళలకు సంపూర్ణ భద్రత, సాధికారత ఉండాలి.

రైతుకు గౌరవం, యువతకు అవకాశాలు ఉండాలి.

ప్రకృతి–సాంకేతికత మధ్య సమతుల్యత ఉండాలి.

ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచే భారతదేశం కావాలి.

ఇది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు. 130 కోట్లకు పైగా భారతీయుల సామూహిక సంకల్పం.

ముగింపు – స్వాతంత్ర్యం నుంచి స్వావలంబన వైపు

80వ స్వాతంత్ర్య దినోత్సవం మనకు గతాన్ని గుర్తుచేసే రోజు మాత్రమే కాదు---భవిష్యత్తును నిర్మించుకునే రోజు.

స్వాతంత్ర్య సమరయోధులు మనకు స్వేచ్ఛను అందించారు.

మన తరం దేశానికి అభివృద్ధిని అందించాలి.

యువత భారతదేశానికి ఆవిష్కరణ శక్తిని అందించాలి.

ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి.

స్వేచ్ఛను గౌరవిద్దాం – భవిష్యత్తుకు స్ఫూర్తినిద్దాం!

వందేమాతరం స్ఫూర్తిని గుండెల్లో నింపుకుందాం!

యువశక్తిని దేశశక్తిగా మలుచుకుందాం!

2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములమవుదాం!

జై హింద్!

జై భారత్!

వందేమాతరం!



**వ్యాసకర్త : వేల్పుల మహేందర్,**
**ఎం.ఎస్సి, ఎం.ఎ, ఎం.ఈడి,**
**అధ్యాపకులు,**
**9912775834.**

## రామలింగంపల్లిలో సీసీ కెమెరాలు, మహిళా సంఘం భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో (సిఎస్ఆర్ ) నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, అలాగే నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధిలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా వివరాలను గుర్తించడం, బాధ్యులను గుర్తించడంలో పోలీసులకు ఎంతో సహాయపడుతుందని తెలిపారు. ప్రజలు కూడా మరింత భద్రతా భావంతో ఉండేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అదేవిధంగా మహిళా సంఘం భవనం గ్రామంలోని మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలు, మహిళల ఆర్థిక సాధికారతకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగుతూ స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని బీర్ల ఐలయ్య సూచించారు. గ్రామాల్లో మహిళల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల భద్రత, మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే వివిధ నిధులతో అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

## నూతనంగా నిర్మించిన కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వేదిక కన్వెన్షన్ హాల్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక సౌకర్యాలతో కూడిన కన్వెన్షన్ హాళ్లు అందుబాటులోకి రావడం శుభపరిణామమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివాహాలు, శుభకార్యాలు, సమావేశాలు, ఇతర సామాజిక కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఇటువంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.రామలింగంపల్లి గ్రామం మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వేదిక కన్వెన్షన్ హాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, కన్వెన్షన్ హాల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ లో తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రంగపూర్ గ్రామ సమీపంలోని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీలో నిర్వహించిన తిరంగా ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా అకాడమీ విద్యార్థులు క్రమశిక్షణతో నిర్వహించిన గౌరవ వందనాన్ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్వీకరించారు. అనంతరం విద్యార్థులు సైనిక శిక్షణలో భాగంగా నిర్వహించే వివిధ విన్యాసాలు, కవాతు, క్రమశిక్షణకు సంబంధించిన కార్యక్రమాలను ప్రదర్శించారు.ఆర్మీలో జవాన్లు శిక్షణ పొందే విధానాన్ని తలపించేలా విద్యార్థులు ఉత్సాహంగా, క్రమశిక్షణతో నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. దేశ రక్షణ కోసం సైన్యంలో చేరాలనే లక్ష్యంతో విద్యార్థులు పొందుతున్న శిక్షణను ఎమ్మెల్యే ఆసక్తిగా పరిశీలించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో శిక్షణ పొంది భవిష్యత్తులో సైన్యంలో చేరి దేశ సేవ చేయాలని ఆకాంక్షించారు.హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీలో విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ, సౌకర్యాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు, శిక్షకులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.